# ఖమ్మం నగరం రాష్ట్రానికి ఆదర్శం



75ఏళ్ళలో జరగని
అభివృద్ధి 7ఏళ్ళలో జరిగింది

నాడు కనీస సౌకర్యాలు లేని ఖమ్మం
నేడు కార్పొరేషన్లకు
రోల్ మోడల్

ఖమ్మంలో రూ. 2.28కోట్లతో
సెంట్రల్ డివైడర్,
లైటింగ్‌ను ప్రారంభం

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

9లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 23, జనవరి 2023 16 పేజీలు

# పొంగులేటి మెడలో బలవంతపు కండువాలు



## శ్రీనివాసరెడ్డి టార్గెట్‌గా అదృశ్య హస్తాలు

### కేడర్‌లో చీలిక తెచ్చేలా పుట్టుకొస్తున్న సర్వేలు

### మైండ్‌గేమ్ వెనుక పెద్ద తలకాయలు

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం : పొంగులేటి మౌనం ప్రత్యర్థులకు అస్త్రంగా మారింది. ఆయన ఏ పార్టీలో చేరాలో నిర్దేశించేలా ఓ బలవంతపు మైండ్‌గేమ్ కొనసాగుతోంది. ఫలానా పార్టీలో చేరబోతున్నారంటూ ఆయన అనుచరులను మానసికంగా సిద్ధం చేయడం.. ఆ పార్టీలో శ్రీనివాసరెడ్డి చేరకపోతే కేడర్‌ను దూరం చేయడం లక్ష్యంగా ఈ పొలిటికల్ గేమ్‌కు తెరలేచింది. ఏ పార్టీలో చేరాలన్నది పొంగులేటితో పాటు ఆయన అనుచరుల నిర్ణయమే అయినప్పటికీ కాంగ్రెస్ పేరుతో అల్లుతున్న కథల వెనుక మాత్రం అదృశ్య శక్తుల హస్తమున్నట్లు తేటతెల్లమైపోయింది. ఓ వైపు కాంగ్రెస్.. మరో వైపు బీజేపీ అంటూ రెండు రకాల కథలను ఈ అదృశ్య శక్తులే అల్లుతుండటం తద్వారా పొంగులేటి నిర్ణయం అనంతరం కేడర్ నడుమ విభజన రేఖ గీయడం ఈ ఆటలో భాగంగా కనిపిస్తోంది.

2లో...




2 లో..

# అనుమతులకు ముందే.. పైపుల తవ్వకాలు

జీఓ 11 లో ఈ ప్రస్తావన లేనేలేదు

గట్టు లిఫ్ట్‌కిచ్చిన మెమోలో మాత్రమే తరలింపు ఆదేశాలు

ప్రతీదీ పారదర్శకంగానే జరిగిందంటున్న ఇరిగేషన్ డిఈఈ

సమాచార లోపాన్ని అంగీకరిస్తున్న ఉన్నతాధికారులు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

రుద్రంకోట ఇందిరాసాగర్ లిఫ్ట్ తాలూకా ఖరీదైన పైపుల తవ్వకాలు-ఆపై తరలింపుల వ్యవహారంలో అనుమానాలు మరింత అలుముకుంటున్నాయి. ఒక్కో పైపు ఖరీదు రూ.2లక్షలకు పైగా ఉండటంవల్ల ఈ తరలింపుల అంశం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతంలోనే వీటికి బిల్లులు చేసేసుకున్నందున.. ఈసరుకుని మళ్ళీ మరోఅవసరాలకు వాడేసి.., డబుల్ పేమెంట్లు ఏమైనా పుచ్చుకున్నారా ? అనే " అనుమానాలో.. అపోహలో " సర్వసాధారణం కదా. ఈ క్రమంలో రూ.కోట్ల వ్యవహారం అందునా.., ఇదంతా



16లో...

# ప్రశాంతంగా ఎఈఈ పరీక్షలు

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ గౌతమ్

# రింగ్‌మాస్టర్ ఎవరు?

అనధికారికంగా ఇసుక ర్యాంపులు ఏర్పాటు

ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

పాల్వంచలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

ముడుపులు తీసుకొని కళ్లుమూసుకున్న అధికారులు


తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసినా ఆగని రవాణా

ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.500 చొప్పున అధికారులకు చెల్లింపు

అధికారికంగా ర్యాంపులు తెరవకపోవడంపై మతలబు ఏంటి.?

పాల్వంచ, ప్రభాతవార్త : అసలు ఎలాంటి వ్యాపారం చేసినా ఎంతోకొంత నష్టం చవిచూడక తప్పదు. కొన్ని సార్లు అయితే పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితులు నెలకొంటాయి. అసలు ఎలాంటి పెట్టుబడి పెట్టకపోయినా చేతినిండా డబ్బులు వస్తుంటే ఎవరైనా అలాంటి వ్యాపారాన్ని వదులుకోవడానికి ఎవరూ ఇష్టపడరు. అవసరమైతే ప్రస్తుతం ఇచ్చే దానికంటే మరో వంద ఎక్కువగా ఇవ్వడానికైనా సిద్ధపడతారు. కానీ ఈ వ్యాపారంలో వచ్చే లాభాన్ని చూసిన వారు విడిచిపెట్టాలంటే మనస్సు ఒప్పదనే చెప్పాలి. ఈ కోవకు చెందినదే ఇసుక మాఫియా..





2 లో..

# పొంగులేటి మెడలో బలవంతపు కండువాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

పొంగులేటి రాజకీయ భవిష్యత్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అన్ని నియోజకవర్గాల అనుచరులతో కొనసాగుతున్న ఆత్మీయ సమ్మేళనాల అనంతరం పొంగులేటి ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం కనిపిస్తోంది. అయితే పొంగులేటి ఏ పార్టీలో చేరబోతున్నారన్న ఆసక్తి ఆయన అనుచరులకన్నా ప్రత్యర్థులకే ప్రధాన అంశంగా మారిపోయింది. పొంగులేటి టీమ్ గమనించినా.. గమనించకపోయినా అదృశ్య హస్తాల మైండ్‌గేమ్‌తో ఆయన అనుచరులు గందరగోళానికి గురవుతున్నారు. జిల్లాలో భారతీయ జనతా పార్టీకి పెద్దగా పట్టులేనప్పటికీ అధికార బీఆర్ఎస్ పొంగులేటిని టార్గెట్ చేసిన క్రమంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో వెళ్ళడమే క్షేమమన్న అభిప్రాయం ఆత్మీయ సమ్మేళనాలలో అధికంగా వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీలో చేరితే జిల్లాలో అత్యధిక స్థానాలు గెలిచే అవకాశమున్నా ఏ టీమ్, బీ టీమ్‌గా మారిన కాంగ్రెస్ పార్టీలో అధికార బీఆర్ఎస్‌తో సత్సంబంధాలు కలిగిన నేతలు కొందరు ఉండటంతో తమకది ఇబ్బందిగా ఉంటుందన్న అభిప్రాయాలు సైతం వ్యక్తమవుతున్నాయి. మరో వైపు రాష్ట్రంలో హంగ్ పరిస్థితులు ఏర్పడితే భావ సారూప్యత పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు కలిసిన అశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్న భావన కూడా ఆయన ప్రధాన అనుచరుల నుండి వినబడుతోంది.

ఓ వైపు పొంగులేటి శ్రీనివాసరెడ్డి లక్ష్యంగా బీఆర్ఎస్ అధిష్టానం జిల్లాలో అసంతృప్తి నేతలందరినీ కూడదీసి పొంగులేటిని నిలువరించే వ్యూహాలు ఇప్పటికే అమలులో పెట్టగా ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్‌లో ఉండి అధికార పార్టీని ఎదుర్కోవడం సాధ్యమా అన్న దానిపై కూడా చర్చలు సాగుతున్నాయి. అలా అని పొంగులేటి బీజేపీ పైపు పెద్దగా మొగ్గుచూపనప్పటికీ కేడర్‌ను కాపాడుకోవడం, ఎన్నికల రంగంలో నిలబడి, కలబడటానికి అవసరమైన అండదండలు ఏ పార్టీ నుండి లభిస్తాయన్న దిశగా ప్రస్తుతం ఆత్మీయ సమ్మేళనాల పేరుతో అందరి అభిప్రాయాలు తెలుసుకుంటున్నట్లు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలో పొంగులేటి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారంటూ గత మూడు రోజులుగా జరుగుతున్న విస్తృత ప్రచారం సర్వత్రా చర్చనీయాంశమైంది. సోషల్ మీడియా వేదికగా కుప్పలు తెప్పలుగా కథనాలు వస్తుండటం, వాటితో పాటు సర్వేలు కూడా జరుగుతుండటం వెనుక కొందరు రాజకీయ నేతల పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. ఏ పార్టీలో చేరాలన్నది పొంగులేటి, ఆయన అనుచరుల నిర్ణయమే అయినప్పటికీ ఆయన ఈ పార్టీలోనే చేరుతారు, చేరాలి అన్న రీతిలో సాగుతున్న ప్రచారం మాత్రం ఆసక్తిగా మారింది. పొంగులేటి విషయంలో బీజేపీ, కాంగ్రెస్ అధిష్టానాల నుండి ఇప్పటి వరకు ఎటువంటి సంకేతాలు లేనప్పటికీ కాంగ్రెస్‌లో చేరడం ఖాయమైపోయిందంటూ నడుస్తున్న ప్రచారం వెనుక భారీ వ్యూహమే ఉన్నట్లు కనబడుతోంది. ఫలానా పార్టీలో పొంగులేటి చేరతారంటూ విస్తృత ప్రచారం కల్పించడం, సర్వేలు కూడా నిర్వహించి ఆయన అనుచరులతో విభజన రేఖ గీయడం పొంగులేటి నిర్ణయం అనంతరం వారిలో చీలిక తేవడమే లక్ష్యంగా ఈ ఆట ఆరంభమైనట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ మైండ్‌గేమ్‌లో ఇప్పటికే కొందరు పడిపోగా నష్ట నివారణకు పొంగులేటి టీమ్ వైపు నుండి అడుగులు పడకపోవడం ఈ ఆటను మొదలుపెట్టిన వారికి కాస్త కలిసొచ్చినట్లుగానే చెప్పవచ్చు. తన రాజకీయ భవితవ్యంపై పొంగులేటి ఇంకా నోరు విప్పకముందే ఈ స్థాయిలో ఆయనను ఇరుకున పెడుతున్న అదృశ్య శక్తులు మునుముందు మరికొన్ని అగాధాలు సృష్టించే అవకాశాలు కూడా లేకపోలేదు.

# అనుమతులకు ముందే పైపుల తవ్వకాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రజాధనం కాబట్టి..,ప్రభాతవార్త దీనిపై ప్రత్యేక కథనాలను అందిస్తున్నది. ఇక్కడ అక్రమాలు జరిగాయని ధృవీకరించడం మా ఉద్దేశ్యం కాదు. ఈ తవ్వకాలు-తరలింపుల ప్రక్రియ లోలోపల జరిగే లావాదేవీలేవీ సామాన్య ప్రజలు తెలుసుకోడానికి వారికి సావకాశం ఉండదు. తవ్వేసి లారీల్లో లోడ్ చేసేసి పట్టుకుపోతుంటే, చూశారా ఎలా తవ్వకుపోతున్నారో, అంటూ సగటు గ్రామీణుడు నింద వేసేస్తుంటాడు. అందుకనే ఈ కోట్ల ఖరీదైన సర్దుబాట్లలో నిజాలను బయటపెట్టాల్సిన బాధ్యత కూడా పత్రికలమీద ఉన్నది. అంతేకాదు మాకు కూడా దీనిమీద చాలా సందేహాలున్నాయి. వాటన్నింటినీ నివృత్తి చేయాల్సిన బాధ్యత కూడా ఇరిగేషన్‌మీద ఉన్నది.

**ఆదేశాలకు ముందే తవ్వకాలు-తరలింపులు :**

తిరుమలకుంట సమీపంలోని తోగ్గూడెం గ్రామం వద్ద భూమిలో పాతేసిన పైపులను తవ్వి తరలించడానికి ట్రక్కుల్లో లోడ్ చేసిన సన్నివేశాన్ని ప్రబాతవార్త ఫొటో తీయడం జరిగింది. మొబైల్‌లో దీని తాలూకా సాంకేతిక వివరాలన్నీ గూగుల్ లొకేషన్‌తో సహా రికార్డయ్యాయి. 2వ తేదీ జూన్ నెల 2021 సంవత్సరంగా నమోదయింది. ఆరోజు బుధవారం. అంటే ఈతేదీ తరువాత దాదాపు 14 మాసాల తరువాత తవ్వకాల కోసం అధికారులు "మెమో" ఇవ్వడం అనుమానాలను మరింత పెంచుతున్నది. ఎలా అంటే..,ప్రభాతవార్త ఇరిగేషన్ వారికి సమాచారహక్కు చట్టం కింద పెట్టిన దరఖాస్తు ద్వారా వారిచ్చిన సమాచారం ప్రకారం గమనిస్తే కాస్త గందరగోళం తప్పడం లేదు. "మెమో నెంబర్: ఇఇ/ఐఆర్ఆర్/డిఐవి-2/ ఎస్‌పిటి-మందలపల్లి/ డిబి/టిఓ/ ఎఈఈ/(టి)/ తేది: 09.09.2022" ద్వారా వనపర్తి గట్టు లిఫ్ట్‌కి 268 పైపులను తవ్విపట్టుకుపోడానికి అనుమతిని అధికారికంగా ఇచ్చారు. పైగా ఈ తవ్వకాలకు తరలింపులకు అశ్వారావుపేట ఎఈఈ కెఎన్‌బి కృష్ణని డిప్యుటేట్ చేశారుకూడా. కానీ మా మొబైల్ రికార్డు ప్రకారం 02.06.2021 నాటికే తవ్వకాలు మొదలెట్టేశారు. యవ్వారం ఇక్కడే తల్లకిందులుగా కనిపిస్తున్నది. అనుమతులు ఇవ్వడానికి ఏడాదికి ముందునుంచే భూమిలోని పైపులను తీయడం ప్రారంభమైందన్నమాట. ఐతే దీనికి కూడా అశ్వారావుపేట ఇరిగేషన్ డిఇఇ కృష్ణ సమాధానం చెప్పారు. వనపర్తి అంటే బయటి డివిజన్ కాబట్టి ప్రత్యేక మెమో తీయాల్సి వచ్చిందని, కానీ అంతకు పూర్వమే పైపుల తవ్వకాలు మొదలెట్టిన మాట నిజమని, "వితిందడివిజన్" లో సీతారామలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అవసరాలకోసం (గండుగులపల్లి పంప్‌హౌజ్‌కి) ఈ పైపులను తరలించినందున " ప్రత్యేక ప్రభుత్వ ఉత్తర్వు అవసరం లేదని-ఇంటర్నల్ లెటర్ కరస్పాండింగ్" ద్వారా సర్దుబాట్లు చేసుకోవచ్చని కృష్ణ అంటూ.., రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతస్థాయిలోనే అధికారిక ఆదేశాలున్నాయని చెప్పారు. ఆ ప్రతులను ఆయన నుంచి ప్రభాతవార్త కోరితే..,సోమవారం నాడు ఇస్తానని చెప్పారు. ఐతే ఇందిరాసాగర్- దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్ ఎత్తిపోతల పథకాలను ఎబాలిష్ చేస్తూ ఇచ్చిన "జీఓ నెంబర్:11/2016" లో మాత్రం ఇలాంటి సర్దుబాట్లకు సంబంధించి స్పష్టత మాత్రం లేదు. ఇందిరాసాగర్ కోసం తయారయిన ప్రతీ వస్తువునీ సీతారామలిఫ్ట్ ఇరిగేషన్ పథకం అవసరాలకు వాడుకోమని అందులో ఏమీలేదు. ఈ ఉత్తర్వులోని 5 వ పేరాలో మాత్రం ఇలా రాసి ఉంది. " ఇదివరకు ఏదైతే ఇందిరాసాగర్-రాజీవ్‌సాగర్ అవసరాలకోసం "భూసేకరణ" జరిగిందో.,ఆ భూవిస్తీర్ణాన్ని మాత్రం" సీతారామ లిఫ్ట్‌కి వీలైనంత ఎక్కువగా వాడుకోమని మాత్రం అందులో పొందుపరిచారు తప్ప, పైపుల్ని పట్టుకుపొమ్మని ఎక్కడా లేదు. కాకపోతే అందులో లేనంతమాత్రాన మరో ప్రత్యేక ఉత్తర్వులో ఈ ఆదేశం ఉండకూడదని ఏమీ లేదు. ఆర్డర్ ఉండే ఉండవచ్చు. పైగా నీటిపారుదల శాఖ ప్రస్తుతం సాక్షాత్తూ ముఖ్యమంత్రి చేతుల్లోనే ఉన్నందువల్ల ఏవిధమైన మాల్‌ప్రాక్టీసెస్‌కి తావుండదని ఓ ఇరిగేషన్ ఉన్నతాధికారి వ్యాఖ్యానించారు. కాకపోతే..,డిపార్ట్‌మెంటల్ అడ్మినిస్ట్రేటివ్ లాప్సెస్ ఉన్నా అదీ తప్పవుతుంది కదా అనేదే ఇక్కడ ప్రధానం. దీంతోపాటు పౌరుల సందేహాలను కూడా నివృత్తి కావాల్సి ఉన్నది. ఇక్కడ మరో విషయాన్ని కూడా గమనించాలి. ఆర్‌టిఐ కింద పెట్టిన దరఖాస్తుకి ఇరిగేషన్ వారు సమగ్రంగా సమాచారం అందించకపోవడం వల్లనే "కమ్యూనికేషన్ గ్యాప్" కారణంగా ఈ సందేహాలు పట్టిపీడిస్తున్నాయంటూ..,అదే ఇరిగేషన్‌లోని ఓ కీలక అధికారి వ్యాఖ్యానించడం కూడా గమనార్హం. అంతేకాదు 1500 పైపులు తవ్వారని మీరెలా చెబుతారంటూ.,మరో ఇరిగేషన్ అధికారి ఎదురు ప్రశ్నిస్తున్నారు. వారికి ఇదే సమాధానం. "సార్..,ఈ విషయాన్ని తెలుసుకోవడానికి తపస్సుచేసి శక్తులేవీ పొందక్కర్లేదు-కిలో మీటర్‌కి 150 పైపులు. దాన్ని బట్టి ఎన్ని కిలోమీటర్ల మేర తవ్వారో చూసుకుంటే చాలు-జవాబు దొరికినట్లే". తిరుమలకుంట సమీపంలోని రెడ్డిగూడెం-కోర్సగూడెం.., అలానే కోర్సగూడెం-నారాయణపురం సెక్షన్ల మధ్యన ఎన్నికిలోమీటర్ల నిడివి వస్తుందో ఇరిగేషన్ వారే చూసుకుంటే సరి. ఎన్ని పైపులను తవ్వారో ఇట్టే లెక్కకట్టవచ్చు కదా.

# రింగ్ మాస్టర్ ఎవరు?

**(మొదటి పేజీ తరువాయి..)**


ఇసుక తరలింపులో ఎలాంటి పెట్టుబడులు పెట్టరు... ఎందుకంటే ప్రభుత్వం నిర్వహించే ర్యాంపులకు అయితే ముందుగా డీడీలు చెల్లించి తరువాత ఇసుకను తరలించాల్సి ఉంటుంది. కానీ ఇది అనధికారికంగా జరిగే ర్యాంపు కాబట్టి ఎవరూ పట్టించుకోరు. తోడుకున్న వారికి తోడుకున్నంత ఇసుక అన్నట్లుగా... ఎవరికి తోచినట్లుగా వారు ఇసుకను తోడుకొని విక్రయించుకుంటున్నారు. ఇదంతా తెలిసిన అధికారులు మాత్రం కళ్లున్నా చూడలేని విధంగా ముడుపులతో తమ కళ్లు మూసుకుపోయి అసలు ఇక్కడేం జరగడం లేదు. మాకు కనిపించడం లేదు... మీకెలా కనిపిస్తుందని ఎవరైనా ఇసుక అక్రమ రవాణా గురించి అడిగితే సంబంధిత శాఖల అధికారులు ఇలాంటి సమాధానాలు ఇవ్వడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన డబ్బులు అక్రమార్కుల జేబుల్లో నిండిపోతుంటే.. ప్రభుత్వానికి ఆదాయాన్ని తెచ్చిపెట్టాల్సిన వారే అనధికారిక ఆర్డర్లు జారీ చేస్తున్నారని, అందువల్లనే పాల్వంచలో ఇసుక మాఫియా ఇంతలా పెరిగిపోతుందని పలువురు చెప్తున్నారు. పారిశ్రామిక ప్రాంతం, జిల్లా కేంద్రానికి అతి చేరువలో... అదే విధంగా ఇప్పుడు కొత్తగా కలెక్టరేట్ సముదాయం కూడా మరింత దగ్గరగా వచ్చేయడంతో ఇక పాల్వంచ పట్టణంలో, పరిసర ప్రాంతాల్లో ఎక్కువగానే నిర్మాణాలు జరుగుతున్నాయి. దీనికితోడు ఇసుక కొరత ఉన్నట్లు కృత్రిమ కొరతను సృష్టించి మరీ ఎక్కువ ధరలకు ఇసుకను విక్రయిస్తున్నారు. అయితే ఇదంతా సజావుగా, సాఫీగా జరిగేందుకు ఓ రింగ్ మాస్టర్ చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది. అసలు దీని వెనుక ఉన్నది ఎవరు... ఇటు అధికారులను, అటు మాఫీయాకు మధ్య ఉండి ఎవరికి అనుమానం రానీయకుండా దర్జాగా అక్రమ ఇసుక రవాణా జరిగేందుకు తోడ్పాటును అందిస్తున్న ఆ అదృశ్య నాయకుడు ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సర్కార్ నుంచి నెలనెల జీతం వస్తున్నా కానీ కాసులకు కక్కుర్తి పడుతున్న అధికారులు మాత్రం అందిన కాడికి చేతివాటం ప్రదర్శిస్తున్నారు. అప్పుడప్పుడు దాడులు నిర్వహిస్తూ ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పి... చాటుమాటున ఇసుక తోడుకునేందుకు పర్మీషన్ ఇస్తున్నారని ప్రజలు చెప్పకనే చెప్తున్నారు. ఇసుక మాఫియాను కట్టడి చేయడానికి కేవలం రెండు శాఖల అధికారులకే ఆ అధికారం ఉన్నా కానీ 'కంచే చేను మేసిన చందం'గా అధికారుల తీరు ఉన్నట్లు జిల్లా వాసులు ఆరోపిస్తున్నారు.

**- అధికారికంగా ర్యాంపులు తెరవకపోవడంపై మతలబు ఏంటి.?**

పాల్వంచ పట్టణం, మండలంలో ఇసుక ర్యాంపులు లేక సుమారు మూడు సంవత్సరాలు దాటింది. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లా కేంద్రం అయిన పాల్వంచలో అక్రమ ఇసుకే సక్రమంగా నిత్యం నిర్మానాలకు, ప్రభుత్వ పనులకు ఉపయోగిస్తున్నారు. అధికారులకు అన్ని తెలిసినా ప్రభుత్వ ఇసుక ర్యాంపులు తెరవడానికి ఎందుకు ఆలసత్వం వహిస్తున్నారో తెలియడం లేదు. ప్రభుత్వ ఇసుక ర్యాంపులు లేక నూతన నిర్మాణాలు చేపడుతున్న వారు అక్రమ ఇసుక వ్యాపారాలు చెప్పినంత రేటుకే కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఈ మధ్యకాలంలో పాల్వంచ శ్రీనివాసకాలనీ పాత పాల్వంచను ఆనుకొని ఉన్న మొర్రేడు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న కొందరిని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేశారు. అయినా మళ్లీ యధేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా పాల్వంచలో ఇసుక ఆధారిత ట్రాక్టర్లు వందకు పైగా ఉంటే కేవలం కొందరి అండదండలతో ఇరవై ట్రాక్టర్లు అక్రమ ఇసుక దందా చేస్తున్నాయి. మిగిలిన ట్రాక్టర్ యజమానులు ఎటువంటి తోలకాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. పాల్వంచ మండలంలోని కుంటినాగులగూడెం, పాత పాల్వంచ, గుడిపాడులో సుమారు 20 ట్రాక్టర్ల నుంచి యధేచ్ఛగా ఈ ఇసుక రవాణా జరుగుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి పాల్వంచలో గతంలో లాగ ప్రభుత్వ ఇసుక ర్యాంపులు తెరిచి ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా చూడాలని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఇష్టారాజ్యంగా అక్రమ ఇసుక తోలుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**- కౌన్ హై... రింగ్ మాస్టర్..?**

అక్రమ ఇసుక రవాణాకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న రింగ్ మాస్టర్ ఎవరంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికార పార్టీ నాయకుడా, లేదా ప్రజా ప్రతినిధినా, లేక మరెవరోనా..? ఇలా పరిపరి విధాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ నుంచి రూ.500 చొప్పున ట్రిప్పుకు వసూలు చేసి అధికారులకు ఇస్తున్నదెవరు... ఆ రెండుశాఖల అధికారులకు ముడపులు ముట్టజెప్పి ఇసుక అక్రమ రవాణా సజావుగా, సాఫీగా జరిగేలా చూస్తున్న వారు ఎవరనేది తెలుసుకుంటే ఇసుక అక్రమ రవాణాకు చెక్ పడినట్లే అవుతుంది. ఇదేదో గల్లీల్లో తిరిగి ఇసుక డంప్ చేస్తున్నారంటే ఏదో అనుకోవచ్చు... కానీ దర్జాగా ఇసుకను ప్రధాన రహదారిపైనుంచే తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే పాల్వంచలో ఆ రెండు శాఖల అధికారులు ఎప్పుడూ తిరుగుతూనే ఉంటారు. వారి కంట పడితే తమకు ముడుపులు ఇచ్చే బండి నంబర్ నా కాదా అని పరిశీలించి తమకు డబ్బులు ఇచ్చే బండి అయితే దాన్ని ఆపకుండా రైట్... రైట్... అంటు అధికారులే దగ్గరుండి పంపిస్తున్నారని పలు విమర్శలు వస్తున్నాయి. ఏది ఏమైనా ఇసుక మాఫియాకు చెక్ పెట్టాలంటే ప్రభుత్వమే అధికారికంగా ర్యాంపులు తెరవాలని, అదే విధంగా ఆ రెండు శాఖల అధికారులు పటిష్ట నిఘా మధ్య ఇసుక రవాణా చేస్తే ప్రభుత్వ ఆదాయానికి గండి పడదని ప్రజలు చెప్తున్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై దృష్టి సారించి జిల్లాలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూడాలని జిల్లా వాసులు కోరుతున్నారు.



# డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వని ప్రభుత్వానికి ఓటు అడిగేహక్కు లేదు



నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త

ఎన్నికల్లో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల ఆశ చూపి ఒక్క నిరుపేదకు కూడా ఆ పథకం అందించని టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు అడిగే నైతిక హక్కు లేదని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు అన్నారు. ఆదివారం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 22వ, 17వ డివిజన్లో కాంగ్రెస్(ఐ) పార్టీ డివిజన్ కమిటీ ఎన్నికలు పట్టణ అధక్షులు బత్తిని రాజేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా పేదలకు డబుల బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని మోసపూరిత మాటలు చెబుతూ పేద ప్రజల ఓట్లు దండుకున్నారు. తప్ప నర్సంపేట నియోజకవర్గంలో ఇల్లులేని నిరుపేదలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించి ఇవ్వలేదని డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వలేని టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలను ఓటు అడిగే హక్కు లేదన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు అనుబంధ సంఘాల అధ్యక్షులకు, నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటి ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, మాజీ వార్డు మెంబర్ ములుకల సాంబయ్య, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు మేరుగు సాంబయ్య, ఎర్ల ప్రతాప్‌రెడ్డి, ఓబీసీ పట్టణ ఉపాధ్యక్షులు ఒర్సు సాంబయ్య, 10వ డివిజన్ అధ్యక్షుడు మోటం రవికుమార్, వేముల సారంగం, బాణాల శ్రీనివాస్, గొర్రె నవీన్, దండెం రతన్‌కుమార్, నాంపల్లి వెంకన్న, కొల్లూరి మధుకర్, శాతరాశి సురేష్, ఎండి. హుస్సేన్, అపరాదపు రవి, దేశి సాయి, పటేల్, గజ్జల సురేష్, గొర్రె సంతోష్, పేరుమల్ల, చంద్రపాలన్ తదిదితరులు పాల్గొన్నారు.

**22వ డివిజన్ కాంగ్రెస్(ఐ) పార్టీ కమిటీ....**

22వ డివిజన్ అధ్యక్షులుగా కోయ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గురుజాల మురళీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తొగరు దేవేందర్, సహాయ కార్యదర్శి పోల్‌సత్యం, సహాయ కార్యదర్శి మధ్యల యాదగిరి, కోశాధికారి బొప్పరాతి సురేందర్, కార్యవర్గ సభ్యులుగా సంగెపు రవి, ఆర్మూర్ శివ, ఎండి సాజిద్‌లు ఎన్నికయ్యారు.

**డివిజన్ యూత్ కమిటీ....**

డివిజన్ యూత్ కమిటీ అధ్యక్షులుగా జిజిల కార్తిక్, ఉపాధ్యక్షులుగా దేశిసాయిపటేల్, ప్రధాన కార్యదర్శిగా తాడబోయిన స్వామి, సహాయకార్యదర్శిగా రాస మల్ల నాగేంద్రబాబు, కోశాధి కారిగా గొట్టెముక్కుల రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా దేశి సందీప్, దేవులపల్లి చిన్న, ఎండి అజీమ్‌పాషా, వేముల మనిదీప్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

**డివిజన్ మహిళా కమిటీ...**

డివిజన్ మహిళా కమిటీ అధ్యక్షులుగా కక్కెర్ల రజిత, ఉపాధ్యక్షులుగా వేముల సంధ్య, మోదెం మౌనిక, ప్రధాన కార్యదర్శిగా తోకల భారతి, సహాయ కార్యదర్శిగా కోయ కల్పన, కోశాధికారిగా వెంగళ లత, కార్యవర్గ సభ్యులుగా మద్దెల రమాదేవి, వేముల లత, గౌరవ సలహాదారులుగా వేముల గౌరవమ్మ, జిజుల యాదగిరి, తోకల శ్రీనివాస్, తదితరులను ఎన్నుకున్నారు.

**17వ డివిజన్ కమిటీ....**

డివిజన్ కమిటీ అధ్యక్షులుగా రాయరాకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గుర్రంపాషా, తోట సారంగం, ప్రధాన కార్యదర్శిగా గుర్రం వెంకన్న, సహాయ కార్యదర్శిగా గజ్జల రాజు, కోశాదికారిగా వంగపండ్ల రాజ్‌కుమార్, సభ్యులుగా పాలకుర్తి సుమన్, రాయపురపు రాజు, రాయపురపు శంకర్, పులిచేరు సాంబయ్య, ముఖ్యసలహాదారులుగా ఎర్ల ప్రతాప్‌రెడ్డి, వేముల విద్యాసాగర్, రచ్చ శ్రీనివాస్ ఎన్నుకున్నారు.

# ప్రజా పోరాటాలే లక్ష్యంగా పార్టీ నిర్మాణం చేపట్టాలి

**ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**




నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త

సమాజంలో పెరిగిపోతున్న ప్రజా సమస్యలకు పోరాటాలే మార్గం చూపిస్తాయని అందుకు ఎర్రజెండానే ప్రత్యామ్నాయం అని ఆ దిశలో పార్టీ నిర్మాణాన్ని చేపట్టాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య) నర్సంపేట డివిజన్ విస్తృత సమావేశం కామ్రేడ్ గుడిమే సురేందర్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రవి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశలన్నీ అడియాశలు అయ్యాయని ధరల భారం ప్రజల నెత్తిన పెనుభారంగా మారిందని మళ్లీ విద్యుత్ భారాలను మోపేందుకు ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ సిఫార్సులు చేయడం ప్రభుత్వం అమలుకు పోనుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ విస్మరించి కొత్త కొత్త హామీలతో మళ్లీ ఎన్నికల్లో లబ్ధిపిందేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండి మోడి కేసిఆర్‌లకు తగిన బుద్ధి చెప్పాలని అందుకు కార్యకర్తలు నిర్మాణాత్మకంగా ప్రజా ఉద్యమం నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఈ నెల 25న జరిగే బహుజన లెఫ్ట్‌ఫ్రంట్ ఐదవ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగెల్లి కొమురయ్య, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్, జిల్లా నాయకులు సంగతి మల్లికార్జున్, కలకట్ల యాదగిరి, దామ సాంబయ్య, దామ రమేష్, ఎల్లబోయిన రాజు, డివిజన్ నాయకులు మోటం సురేష్, కుక్కల యాకయ్య పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే చొరవతో కాలనికి మహర్దశ



చెన్నారావుపేట, జనవరి 22, ప్రభాతవార్త

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో కాలనికి మహర్దశ లభించిందని గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మండల యువనాయకుడు కంది కృష్ణచైతన్యలు అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట గ్రామ శివారు రాజీవ్‌నగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి గాను ఎమ్మెల్యే పెద్దికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో రూపాయలు 70లక్షలు మంజూరి అయ్యాయి. ఈ మేరకు ఎస్సీ సెల్ గ్రామ పార్టీ అధ్యక్షులు నర్మెట్ట సాంబయ్య ఆధ్వర్యంలో కాలనీలో ఆదివారం మంత్రితో పాటు ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో మౌళిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎలాంటి వివక్షత లేకుండా అన్ని వర్గాల ప్రజలను ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. రానున్న రోజుల్లో కాలనీలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఇందుకు కాలనీ వాసులంతా ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ జంగిలి రాజు, సాదు నర్సింగరావు, కుసుమ నరేందర్, కందిక సునీల్, యాకుబ్, మందుల సాగర్, జంగిలి కిరణ్, సారంగం, రమేష్, విజయ్, అనిల్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# ఖాదర్‌పేటలో మొక్కజొన్న పంట ధ్వంసం



చెన్నారావుపేట, జనవరి 22, ప్రభాతవార్త

పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని తన మొక్కజొన్న పంటను ధ్వంసం చేసినారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని ఖాదర్‌పేట గ్రామానికి చెందిన చాపల మధు అనే వ్యక్తి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన శ్రీను, రాహుల్, సుధాకర్ అనే వ్యక్తులకు తనకు చెందిన గెట్టువివారం జరగగా పెద్దమనుషుల్లో పంచాయతీ చేసుకున్నామని, కానీ నా మొక్కజొన్న పంటపై శనివారం రాత్రి సమయాన గడ్డి మందు పిచికారీ చేయడంతో పంట ధ్వంసమైందని తెలిపారు. గతంలో అనేక ఇబ్బందులకు గురి చేసినా దగ్గరి వాళ్లనుకొని ఏమనలేదని, కానీ పండిస్తున్న పంటను కూడా ధ్వంసం చేశారని సంబంధిత వ్యక్తులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారని బాధితులు తెలిపారు.

# గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి



నల్లబెల్లి, జనవరి 22, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో వైద్య సేవలు అందిస్తున్న ఆదర్శ గ్రామీణ వైద్యులను గుర్తించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు ఊట్కూరి చక్రపాణి ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని ఆదివారం గ్రామీణ ఆదర్శ వైద్యుల సంఘం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మాట్లాడుతూ అనుభవం కలిగిన ఆదర్శ గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించి గతంలో మాదిరిగానే శిక్షణా తరగతులను ఏర్పాటు చేసి గ్రామీణ వైద్యులను గుర్తించాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పరంగా ప్రజా సేవలో ఆరోగ్య సేవలు అందించేందుకు అవకాశం కల్పించాలని దీంతో పాటు 108 వైద్య సేవలో సైతం అర్హత కలిగిన అనుభవజ్ఞులైన గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ కొలువులతో కూడిన అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం కార్యదర్శి జంగిలి రాజు, వెంకటేశ్వర్‌రావు, దామోదర్‌రెడ్డి, రాజేందర్, నర్సింగమ్, దేవేందర్, చాంద్‌పాషా, శ్రీనివాస్, రాజు, నాగభూషన్, నన్నెసాహెబ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు రేవూరి పరామర్శ



నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కొంపెల్లి శివకోటి, ఓదెల కళ్యాణ్‌ల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదివారం పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో స్వీపర్‌గా పనిచేస్తున్న రావుల రమ మృతిచెందగా మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయన వెంట నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరావు, సంతోష్‌నాయక్, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, మాజీ సర్పంచ్ చిలువేరు రజినిభారతి, తక్కళ్లపెల్లి ఉమాదేవి, యువమోర్చా అధ్యక్షులు గూడూరు సందీప్, సీనియర్ నాయకుడు పృధ్విరాజ్, బిజెపి నాయకులు పాల్గొని నివాళ్లర్పించారు.

# మరోసారి మానవత్వాన్ని చాటుకున్న ఉప్పరపల్లి గ్రామస్తులు



చెన్నారావుపేట, జనవరి 22, ప్రభాతవార్త

ఆపదలో ఉన్నవారికి ఎల్లప్పుడు అండగా నిలుస్తున్న మండలంలోని ఉప్పరపల్లి గ్రామస్తులు మరోసారి మానవత్వాన్ని చాటుకొని ఆదర్శంగా నిలిచారు. గ్రామానికి చెందిన కొత్తపెల్లి సాంబయ్య అనారోగ్యంతో మృతిచెందారు. కడు పేదరికంలో ఉన్న సాంబయ్యకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరి యొక్క ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న గ్రామ దాతలు వివిధ వ్యాపారాల్లో, దేశాల్లో స్థిరపడ్డ వారంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. తమ వంతు సహాయంగా వాట్సప్ గ్రూప్ ద్వారా సేకరించిన రూ. 1లక్షల ఫిక్స్‌డు డిపాజిట్‌ను దాతలు ఆదివారం వారి కుటుంబానికి అందించారు. గతంలో సైతం పలు కార్యక్రమాలు చేపడుతున్న దాతలను పలువురు అభినందించారు. కాగా తమకు సహకరించేందుకు ముందుకు వచ్చిన దాతలకు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్‌రెడ్డి, ఉడ్గుల శ్రీనివాస్, పెరుమాండ్ల సాంబరెడ్డి, రాజు, కొత్తపెల్లి విజయ్, కర్ణాకర్, స్వామి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.




## ఏఐఎల్‌యూ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో గల గిరిజన అభ్యుదయ సంఘ భవనం నందు ఆదివారం జరిగిన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్‌యూ) భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభ విజయవంతం అయ్యింది. ఈ మహాసభలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా యం.వీ.ప్రసాదరావు, ఉపాధ్యక్షులుగా పోనుగోటి కిషన్‌రావు, టి.వసంతరావు, సుడిగాలి వెంకటనరసయ్య, గడదేసి కాంతయ్య, ప్రధాన కార్యదర్శిగా రమేష్‌కుమార్ మక్కడ్, జిల్లా కార్యదర్శులుగా మహ్మద్‌సాధిక్‌పాషా, జి.కే.అన్నపూర్ణ, జాడి చొక్కరావు, టీ.చైతన్య, జిల్లా కోశాధికారిగా కిలారు పురుషోత్తం, జిల్లా కమిటీ సభ్యులుగా బండారు అరుణ్‌చంద్, పాయం రవివర్మ, ఉప్పు గౌతంకుమార్, దాసరి కవిత, లావణ్య, పోశం భాస్కర్, మేదరమెట్ల శ్రీనివాసరావు, రావిలాల రామారావు, కటకం పుల్లయ్య, అరికల రవికుమార్, ఆర్తీ మక్కడ్, గాదే సునంద, అరకల రవికుమార్, దూదిపాళ్ళ రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## డా.తెల్లంను పరామర్శించిన మాధవరెడ్డి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యదర్శి, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ డా.తెల్లం వెంకట్రావుకు ఇటీవల హృదయానికి సంబంధించిన వ్యాధితో బాధపడుతూ హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా పట్టణానికి ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి ఆదివారం హైద్రాబాద్‌కు వెళ్ళి డా.తెల్లం వెంకట్రావును పరామర్శించారు. వారి ఆరోగ్య క్షేమాలను వెంకట్రావు భార్య వీణ, చెల్లి సుభద్రలను, దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, డాక్టర్ శేషారెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. డా.తెల్లం వెంకట్రావు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు మాధవరెడ్డి పేర్కొన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి హైద్రాబాద్‌కు చెందిన యలమంచిలి జగదాంబ రూ.1,00,001లను విరాళంగా సమర్పించారు. ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్థమై కుటుంబసమేతంగా విచ్చేసిన వీరు దర్శనానంతరం ఈ విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాదం అందజేశారు.

# రాకపోకలకు ఇబ్బందిగా ఇసుక ర్యాంపు లారీలు

**-ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఇసుక లారీలు**

**-జెట్టి వెంకటరాజు**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::
మండల పరిధిలోని రేగుబల్లి గ్రామం వద్ద ఇసుక ర్యాంపు నుండి భద్రాచలం – చర్ల ప్రధాన రహదారిపైకి ఇష్టానుసారంగా వస్తున్న ఇసుక లారీల వలన ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు ఆరోపించారు. ఈ సంఘ సమావేశం రేగుబల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జెట్టి వెంకటరాజు పాల్గొని మాట్లాడుతూ .. ఇసుక ర్యాంపు నుండి ప్రధాన రహదారిపైకి ఇసుక లోడ్‌తో వస్తున్న లారీలు అతివేగంగా ప్రధాన రహదారిపైకి వస్తూ రహదారిపై వెళ్ళే ప్రయాణికులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయని ప్రధాన రహదారిపై వెళ్తున్న బాటసారులు, వాహనదారులు మితిమీరి వేగంతో వస్తున్న ఇసుక లారీలు భయబ్రాంతులకు గురి చేస్తున్నాయని, రాత్రి పగళ్ళు తేడా లేకుండా ఇసుక లోడ్‌తో వెళ్తున్న లారీల వేగాన్ని సంబంధిత అధికారులు అదుపులో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక గిరిజన మహిళా సంఘాల పేరుతో ఉన్న క్వారీని గ్రామంలో ఉన్న ఇండ్ల మధ్యలో ర్యాంపుకు రహదారి పెట్టడం వల్ల ఆ గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, మితిమీరిన వేగంతో వస్తున్న ఇసుక లారీల వల్ల ప్రమాదాలు సంబవించే అవకాశం ఉన్నందున గ్రామం వద్ద ఉన్న ఈ ర్యాంపును మూసి వేసి వేరే చోటుకు అధికారులు మార్చాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు లక్ష్మణ్‌రావు, కాంతయ్య, కనకారావు, కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బండారు శ్రీదేవికి సిపిఎం ఘన నివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:
సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ బండారు బాల గంగాధర్‌తిలక్ సతీమణి కామ్రేడ్ బండారు శ్రీదేవి 5వ వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సా రెడ్డి శ్రీదేవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సా రెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబుల మాట్లాడుతూ.. కామ్రేడ్ బండారు శ్రీదేవి సిపిఎం పార్టీ పట్ల విశ్వాసంతో పని



చేశారని అన్నారు. కామ్రేడ్ బండారు శ్రీదేవి మృతి చెందడం పార్టీకి, ఆమె కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి.సంతోష్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యులు ఎం.నాగరాజు, చేగుండి శ్రీనివాస్, సిహెచ్.మాధవరావు, కుంజా శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, కుటుంబ సభ్యులు బండారు ప్రతాప్‌కుమార్, స్టాలిన్, మావోకుమార్, సత్యనారాయణ, సూర్య ప్రసాద్, సుందరయ్య, బండారు అరుణ్‌చంద్, శ్రీకాంత్ ,ఐద్వా పట్టణ నాయకులు సున్నం గంగా, సక్కు భాయ్, సుశీల, కుటుంబసభ్యులు రాజేశ్వరి, బుజ్జమ్మ, అమ్మజీ, సర్వసతి, కుమారి పాల్గొన్నారు.

# జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వ్యాసరచన,వక్తృత్వ పోటీలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో భద్రాచలం గిరిజన గురుకుల విద్యాసంస్థలు ఆదివారం బాలికలకు భారత రాజ్యాంగం అమలు తీరుపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన బాలికలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డీ.భద్రయ్య,



భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ ఎం.దేవదాసు, రిటైర్డ్ ఎంఈవో బాబులు మాట్లాడుతూ .. భారత రాజ్యాంగ విశిష్టతను గురించి తెలియజేశారు. జ్యోతిభాఫూలే విద్యాసంస్థ ప్రిన్సిపల్ రంగయ్య, జనవేదిక వేదిక భద్రాచలం మండల అధ్యక్షులు అల్లాఇ వెంకటేశ్వరరావు, బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు తిరుపతిరావు, బాలు, ఈశ్వరయ్య, సాయి నాగరాజు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# హత్ సే హాత్ జోడో అభియాస్ యాత్రకు బ్రహ్మారథం పడతాం

**-బట్టా విజయ్‌గాంధీ**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టేందుకు రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రజలను ఐక్యంగా సంఘటితం చేసే ప్రక్రియలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టబోయే హత్ సే హాత్‌జోడో అభియాస్ యాత్రను భద్రాచలం నుండి రాముల వారి సన్నిధానం సాక్షిగా ప్రారంభించడం శుభశ్రేయస్కరమని, ఈ యాత్రలో జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో ప్రజలను మమేకం చేసుకుని బ్రహ్మరథం పడతామని పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువనేత బట్టా విజయ్‌గాంధీ అన్నారు. ఆదివారం



హైద్రాబాద్‌లోని జరిగిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుల సమావేశానికి డీసీసీ అధ్యక్షులు పొదెం ఆధ్వర్యంలో టీపీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డిని బట్టా విజయ్‌గాంధీ మర్యాదపూర్వకంగా కలిశారు. భద్రాచలం నుండి పాదయాత్ర ప్రారంభించడం హర్షనీయమని అన్నారు. బట్టా విజయ్‌గాంధీ వెంట టీపీసీసీ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుడగం శ్రీనివాస్, సతీష్, దుమ్ముగూడెం మండల నాయకులు ఉబ్బా వేణు, ఉప్పుసాక సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు, కొర్సా వెంకటేష్, కుంజా ప్రవీణ్, సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ లేని ప్రాథమిక వైద్యాసుపత్రి

## - అర్ధరాత్రి కంప్యూటర్, టి.వి. బ్యాటరీలు చోరీ - కురవి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వైద్యాధికారులు



మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త: ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం ' మండలంలోని మల్యాల గ్రామ శివారు లక్షల రూపాయలు వెచ్చించి ప్రజల ఆరోగ్యం కోసం ప్రాథమిక వైద్యశాలను ఏర్పాటుచేశారు. అప్పటినుండి గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వైద్యాధికారులు, సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం అర్ధరాత్రి ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రంలో ఉన్న కంప్యూటర్, టివి, రెండు బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. ఉదయం అందులో పనిచేసే సిబ్బంది ఆరోగ్య కేంద్రం తాళం తీసి చూడగానే ఈ సంఘటన వెలుగులోకి రాగా వెంటనే సమాచారం వైద్యాధికారులకు అందించగా కురవి పోలీస్ స్టేషన్‌లో ఆరోగ్య కేంద్రంలో జరిగిన దొంగతనంపై వైద్యాధికారులు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా ఆసుపత్రి నిర్మాణం చేసినప్పటి నుండి ఇప్పటివరకు రాత్రివేళలో వాచ్‌మెన్‌తో పాటు ఆసుపత్రిని శుభ్రం చేసే సిబ్బందిని కూడా ప్రభుత్వం నియమించలేదు. ఈ క్రమంలోనే వైద్యాధికారులు ప్రైవేట్ వ్యక్తుల ద్వారా ఆసుపత్రికి వచ్చే నిధుల నుండి వారికి జీతభత్యాల రూపంలో ఖర్చు చేసి వారిని వినియోగించుకుంటున్నారు. ముఖ్యంగా ఆసుపత్రి మల్యాల గ్రామానికి శివారు ప్రాంతం చెరువు ఒడ్డు భాగాన నిర్మించడంతో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాచ్‌మెన్‌తో పాటుతో ఆసుపత్రిలో సిబ్బందిని నియమించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.


## సిఎం సహాయ నిధి ద్వారా నిరుపేదలకు సాయం

### - ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



మహబూబాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: ఎంతోమంది నిరుపేదలు ఆర్థిక ఇబ్బందులతో ఉంటూ కనీసం అనారోగ్యానికి గురైతే వైద్యం చేయించుకోవటానికి కూడా ఆర్థికంగా లేకపోవడంతో అలాంటివారిని గుర్తించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్దిదారులు చెక్కులను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం కేసీఆర్ ప్రభుత్వం పేదప్రజల ప్రభుత్వమని దేశంలో ఎక్కడ లేనివిధంగా మన రాష్ట్రంలో ప్రజాకర్షక పథకాలకు రూపకల్పన చేసి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, గద్దె రవి, మార్నేని వెంకన్న, తేళ్ల శ్రీను, భిక్కునాయక్, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ వీరభద్రస్వామి లోకకళ్యాణం



కురవి, జనవరి 22, ప్రభాతవార్త: కన్నుల పండుగగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి లోకకళ్యాణం శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా హైదరాబాద్‌లోని కాచిగూడలో వేలాదిమంది భక్తుల శివామ స్మరణతో కురవి ఆలయ అర్చకులు, వేదపండితుల సమక్షంలో అంగరంగ వైభవంగా ఆదివారం జరిగింది. ఈ లోక కళ్యాణానికి కురవి ఆలయ మాజీ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాస్ విరాళం అందించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి 5వేల మంది భక్తులు హాజరయ్యారు. అనంతరం నిర్వాహకులు అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, స్థానిక కార్పోరేటర్ ఉమారాణి, ఆలయ ఈవో సత్యనారాయణ, చైర్మన్ రామునాయక్, కురవి జెడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డి, మాజీ చైర్మన్ దామోదర్ రెడ్డి, ధర్మకర్త మేక నాగిరెడ్డి, రైతు కోఆర్డినేటర్ బెదద వీరన్న, ఆలయ అర్చకులు, వేద పండితులు రవికిరణ్, రెడ్యాల శ్రీనివాస్, పెనుగొండ అనిల్, నాయకులు బండారి రమేష్, ధైద భద్రయ్య, బెదద కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికుల వేతనం చట్టం అమలు చేయాలి




మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 22, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్న వేలకోట్ల మంది వ్యవసాయ కార్మికులకు సమగ్ర వేతన చట్టాన్ని అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముంజంపల్లి వీరన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గుమ్ముదూరు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు సమగ్ర వేతన చట్టం లేదని పెరిగిన ధరల భారంతో వ్యవసాయ కార్మికులు కుటుంబాన్ని పోషించుకోలేక పట్టణాలకు వలసపోతున్నారని, ప్రభుత్వాలు వారిని పట్టించుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఈ నెల 24న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని, అందుకు వ్యవసాయ కార్మికులందరూ పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ు ఉమ్మగాని సత్యం, బండపల్లి వెంకటేశ్వర్లు, ఆలకుంట్ల కొమురయ్య, పైండ్ల యాకయ్య, పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి



మహబూబాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: ఇటీవల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అందుకు ప్రజలు తమ సమస్యలను కురవి రోడ్ ప్రాంతంలో ఉన్న నూతన కలెక్టర్ కార్యాలయానికి వచ్చి విన్నవించుకోవాలని కోరారు.

## జాతీయ క్రీడాపోటీలకు నిలయం మరిపెడ మున్సిపాలిటీ

### - క్రీడల ముగింపు సభకు హాజరైన ఎస్పీ శరత్‌చంద్ర పవార్



మరిపెడ, జనవరి 22, ప్రభాతవార్త: జాతీయ క్రీడలకు మున్సిపాలిటీ నిలయంగా మారిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలో ఆడిటోరియంలో గత 4 రోజులుగా జరుగుతున్న షటిల్, బాడ్మింటర్ పోటీల ముగింపు సభకు డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై టోర్నీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని పలు రాష్ట్రాల క్రీడాకారులు హోరాహోరీగా పోటీపడుచూ రసవత్తరంగా క్రీడలు జరగడం సంతోషకరమన్నారు. దేశంలో పేరుగాంచిన పుల్లెల గోపిచంద్ అకాడమీ క్రీడాకారులు ఇక్కడ పాల్గొనడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, జెడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, ఎంపిపి గుగులోతు అరుణా రాంబాబు, ప్రాథమిక వైద్యాధికారి రవి, టోర్నీ ఆర్గనైజర్స్ అజయ్, ఖాదర్, ముఖేష్, రెడ్డి, శ్రీనివాస్, నాయకులు సత్యనారాయణ రెడ్డి, అచ్యుతరావు, మహేందర్ రెడ్డి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## దొంగల బీభత్సం- సెల్‌షాపులో చోరీ



మరిపెడ, జనవరి 22, ప్రభాతవార్త: మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం రాత్రి ఆర్టీసీ కాంప్లెక్స్ రామాలయం వీధిలోని విఆర్ సెల్‌వరల్డ్ షాపులో దొంగలు భీభత్సం సృష్టించారు. షాపు పైరేకును కట్‌చేసి లోపలికి దిగి సిసి కెమెరాను ధ్వంసం చేసినట్లు తెలిసింది. హార్డుడిస్క్ ఎత్తుకెళ్లినట్లు షాపు యజమాని తెలిపారు. షాపు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై పవన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## క్రీడాకారుల కోసం ఇండోర్ స్టేడియాన్ని నిర్మిస్తాం



మహబూబాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: ఈ ప్రాంతం క్రీడాకారులకు పుట్టినిల్లు లాంటిదని మానుకోట గడ్డ ఎంతోమంది క్రీడాకారులను తయారుచేసిందని అలాంటి క్రీడాకారుల కోసం జిల్లా కేంద్రంలోని క్రికెట్ స్టేడియంతో పాటు ఇండోర్ స్టేడియాన్ని కూడా నిర్మిస్తామని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంపిఎల్ 3 క్రికెట్ పోటీలలో భాగంగా గెలుపొందిన జట్టుకు బహుమతి అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, యూత్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, వైద్యులు చాపల రంజిత్ రెడ్డి, జర్పుల స్వామి, వార్డు కౌన్సిలర్ బాలునాయక్, లయన్స్ క్లబ్ సభ్యులు అశోక్ రెడ్డి, అనుమాల వెంకటేశ్వర్లు, కాశీనాథ్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు సందీప్ నాయక్, శ్రీపాల్, మహేష్, సాయి, గౌస్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటుచేయాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 22, ప్రభాతవార్త: దేశానికి తన మేధాశక్తితో రాజ్యాంగాన్ని రూపొందించిన మేధావి డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏర్పాటుచేయాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు గుగులోతు కిషన్ నాయక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ ఆనాడు అంబేద్కర్ దేశంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం రాజ్యాంగాన్ని రచించి అనేక హక్కులను పొందుపరిచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో పరిపాలనలో అందరికీ సమాన హక్కు, స్వేచ్ఛా స్వాతంత్ర్యం కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగ్గిళ్ల పీరయ్య, దుడ్డెల రామ్మూర్తి, పైండ్ల యాకయ్య, కొప్పుల రమేష్, పోలెపాక వెంకన్న, రషీద్, బుద్యానాయక్, గాడిపల్లి శ్రీను, సంగపొంగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కారం

నేరేడుచర్ల రూరల్ జనవరి 22 ప్రభాతవార్త: నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల గ్రామంలో ఆదివారం బహుజన సమాజ్‌పార్టీ బూత్ కమిటిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ సూర్యపేట జిల్లా ఇన్‌ఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ బహుజనుల బతుకులు మారాలంటే బహుజన్ సమాజ్‌పార్టీ అధికారంలోకి రావాలని ఆయన అన్నారు. ఆ పార్టీ ఏనుగు గుర్తును ఇంటింటా ప్రచారం చేయాలన్నారు. బూత్ కమిటి కన్వీనర్‌గా నన్నెపంగు హరీష్‌రావు, జనరల్ సెక్రటరీగా శ్రీకాంత్‌లు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండమీది నరసింహారావు, ఎ.వెంకటేశ్వర్లు, నాగబాబు, కళ్యాణ్ పాల్గొన్నారు.

# కోటగుళ్లలో కవిత పూజలు



**గణపురం, జనవరి 22, ప్రభాతవార్త**

ఎంఎల్సీ కవిత జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం కోటగుళ్లను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాచీన కట్టడాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మంత్రి సత్యవతిరాథోడ్, ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ వాసుదేవరెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో 150 కోట్ల నిధులతో అభివృద్ధి



**ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**ఖానాపురం, జనవరి 22, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గంలో గత ముప్పై సంవత్సరాల నుండి లేని అభివృద్ధి కేసిఆర్ పాలనలో చేసి చూపిస్తున్నామని నియోజకవర్గంగా 150 కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధి పనులు చేస్తున్నామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. మొదటగా మండల కేంద్రంలో జాతీయ ఉత్తమ రైతు వేముల వెంకటేశ్వర్‌రావుకు చెందిన విజయలక్ష్మి రైస్‌మిల్లును ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్యం మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా వంద శాతం అంతర్గత రోడ్ల నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయని మే వరకు ఈ పనులను వంద శాతం పూర్తి చేస్తామని అన్నారు. ఖానాపురంలో హైవే నుండి పోలీస్‌స్టేషన్ వరకు 81లక్షల 55వేలతో మనుబోతుల గడ్డ బీటీ రోడ్డుకు 26లక్షల70వేలు, ఖానాపురం నుండి ఆయకట్టు రోడ్డు వరకు 16లక్షల80వేలు, ఎస్సీ కాలనీ బీటీ రోడ్డుకు పదిలక్షల 23వేలు రూపాయలతో నిర్మాణ పనులు చేపడుతున్నామని ఇదే కాకుండా మండల వ్యాప్తంగా టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని ప్రతి గ్రామంలో, ప్రతి తండాలో వంద శాతం సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేసి చూపిస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మివెంకటరామ్‌నర్సయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, ఆర్ఎస్ఎస్ తుంగబందం కన్వీనర్ వేజెళ్ల కిషన్‌రావు, తోటు రాగంపేట సర్పంచ్ ఐలయ్య, ఎంపిటిసిలతో పాటు పలు గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# మల్లన్న సన్నిధిలో భక్తుల కోలాహలం





**ఐనవోలు,జనవరి22,ప్రభాతవార్త**

ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయంలో అత్యంత వైభవంగా జరిగిన మకర సంక్రాంతి పండుగ జాతర ఉత్సవాలు ముగియగా వారాంతపు జాతరలో భాగంగా మొదటి ఆదివారం భక్తులు వివిధ జిల్లాల నుంచి వేల సంఖ్యలో తరలివచ్చారు.శనివారం సాయంత్రం నుండి భక్తులు ఆలయానికి చేరుకొని ఆలయ ప్రాంగణంలో విడిది చేయడంతో జాతర ఆవరణమంతా భక్తులతో పోటెత్తింది.ఉదయం వేకువజామునే అర్చకులు స్వామివారికి మేలుకొలుపు తర్వాత శైవాగమ పద్ధతిలో అభిషేకాలు స్వామివారి కళ్యాణం,రుద్రాభిషేకాలు నిర్వహించారు.ఆయా జిల్లాల నుండి వచ్చిన భక్తులు ఆలయ ప్రాంగణంలో పట్నాలు వేసి బోనం వండి భక్తిశ్రద్ధలతో మల్లన్నకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు స్వామి అమ్మవార్లకు ఒడి బియ్యం,వస్త్రాలు,ముత్తైదు సామగ్రిని ముట్టజెప్పారు. ఒగ్గు పూజారులు పట్నాలు వేసి పూర్వీకులనుస్తూతించారు.రథసేవలో ఉత్సవ విగ్రహాలను పెట్టి ఆలయం చుట్టూ లాగుతూ ప్రదక్షిణలు చేశారు.ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఏర్పాట్లను పరిశీలించారు.

# భద్రాచలం కేంద్రంగా హాత్ సే హాత్ పాదయాత్ర

**-హాజరుకానున్న కాంగ్రెస్ పార్టీ జాతీయ నేతలు**

**-ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఫిబ్రవరి 06వ తేదీన టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పాదయాత్రను భద్రాచలం నుండి ప్రారంభించనున్నట్లు టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు మరియు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పొదెం వీరయ్య సమావేశమయ్యారు. ఈ సమావేశంలో హాత్ సే హాత్ పాదయాత్ర, బహిరంగ సభ గురించి చర్చించినట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ .. భద్రాచలం కేంద్రంగా ఫిబ్రవరి 6వ తేదీన సుమారు లక్షమంది పైబడి ప్రజలతో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్లు, ఈ బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ లేదా ప్రియాంక గాంధీ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా హాత్ సే హాత్ పాదయాత్రను రేవంత్‌రెడ్డి భద్రాచలం నుండే ప్రారంభిస్తారని తెలియజేశారు. ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించే విధంగా అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపేందుకు ప్రజలతో మమేకమై ప్రజలను చైతన్యం చేస్తూ ఈ యాత్ర సాగుతుందని అన్నారు. ఈ చర్చలలో టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, బలుసు తీష్, ఉబ్బా వేణు, కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు మండలంలో ఈటల పర్యటన

**పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం,జెండా ఆవిష్కరణలు**

**నడికూడ,ప్రభాతవార్త:**

నేడు నడికూడ మండలంలో హుజురాబాద్ ఎమ్మెల్యే,బీజేపి రాష్ట్ర నాయకుడు ఈటెల రాజేందర్ పర్యటించనున్నారు.పర్యటనలో భాగంగా మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం మరియు పలు గ్రామాల్లో జెండా ఆవిష్కరణ చేయనున్నారు.అలాగే ఈటెల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పార్టీల నుండి పలువురు బీజేపిలో చేరనున్నట్లు మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి తెలిపారు.

# గొంతెమ్మగుట్ట వద్ద కళ్యాణం

**కాటారం, జనవరి 22, ప్రభాతవార్త**



కాటారం మండలం ప్రతాపగిరి గొంతెమ్మగుట్ట వద్ద లక్ష్మిదేవర శ్రీకృష్ణుని కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లక్ష్మి శ్రీ కృష్ణుని పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు సంపత్‌కుమార్, నాయకులు గడ్డం చంద్రయ్య, గడవేని దేవేందర్, జక్కుల రాజయ్య, అజయ్, అయిలయ్య, లింగయ్య, రాజేందర్, రాజబాబు, అర్జయ్య, సమ్మయ్య, కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గొంతెమ్మ గుట్ట జాతరను కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈసందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ గొంతెమ్మ గుట్టను ఎకో టూరిజంగా మార్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు.

**జాతరకు హాజరైన పుట్టమధు**

కాటారం మండలం ప్రతాపగిరి గొంతెమ్మ గుట్ట జాతరకు జడ్పీ చైర్ పర్సన్ పుట్ట మదుకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జక్కురాఘవ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, జనవరి 22, ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండలం, కిష్టాపురం గ్రామానికి చెందిన కార్ డ్రైవర్ రవి ఇటీవల ద్విచక్రవాహనం పై వెళ్తుండగా ప్రమాద వశాత్తు గాయాలపాలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లిలోని కస్తూరి రామ్ హాస్పిటల్‌లో చికిత్స రవిని ఆయన పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును, ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే సండ్ర కోరారు. రవి తన డ్రైవర్‌గా పనిచేశారని త్వరగా కోలుకునే విధంగా చికిత్స అందించాలి వైద్యులను కోరారు.



# ముఖ్యమంత్రి కేసీఆర్ హామీని నిలబెట్టుకోవాలి

**-కాంట్రాక్ట్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి**

**-ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగపాణి**



*కొత్తగూడెంటౌన్, ప్రభాతవార్త :*
సింగరేణిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులందరిని పర్మినెంట్ చేస్తానన్న కేసీఆర్ హామీని నిలబెట్టుకోవాలని ఐఎఫ్‌టీయూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి అన్నారు. జిల్లా కేంద్రంలో గల పోస్టాఫీసు సెంటర్ ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యాలయంలో ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు తోడేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సారంగపాణి మాట్లాడుతూ .. సింగరేణి కాలరీస్ కాంట్రాక్టర్స్ వర్కర్స్ యూనియన్ ఏడవ రాష్ట్ర మహాసభలను 2023 జనవరి 29న జిల్లా కేంద్రంలో గల ఉర్దూగర్ – షాదిఖానాలో నిర్వహించుకుంటుందని, ఈ మహాసభలను కార్మిక వర్గం విజయవంతం చేయాలని కోరారు. ప్రధానంగా నేడు రాష్ట్రంలో ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పర్మినెంట్ కార్మికుల సంఖ్య 10 శాతం తగ్గిందని, 90 శాతం మంది కాంట్రాక్ట్ కార్మికులతో పనిచేసే విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని, దీని ద్వారా కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు ఉండవని, అదేవిధంగా ఇతర సౌకర్యాలు, హక్కులనేవి కాలరాయబడుతున్నాయని అన్నారు. సింగరేణిలో కూడా 42 వేలమంది పర్మినెంట్ కార్మికులు ఉంటే 35 వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల వచ్చారని, వీళ్ళు పనిచేసే రంగాలన్ని కూడా ఒకనాడు పర్మినెంట్ కార్మికులు చేసేవే అని, సింగరేణికి వచ్చే లాభాలు అన్ని కూడా కాంట్రాక్ట్ కార్మికుల యొక్క శ్రమదోపిడీవే అని, ఒక్క పర్మినెంట్ కార్మికుడు స్థానంలో వారి వేతన స్థానంలో ఏడుగురు కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు ఇచ్చి తద్వారా మిగుల్చుకుని వాళ్ల జేబులు కత్తిరించి వచ్చినటువంటి లాభాలు మాత్రమే పర్మినెంట్ కార్మికులకు ఇచే లాభాలు, వాటాలు తప్ప ఇంక్కొకటి కాదన్నారు. అందుకే ప్రభుత్వాలకు సామాజిక బాధ్యత ఉండాలని, పర్మినెంట్ వాళ్ళకు హక్కులు, సౌకర్యాలు ఇవన్నీ కూడా ఉండాలని లాభాపేక్ష లక్ష్యంగా కాంట్రాక్ట్ కార్మికుల కనీస హక్కులు లేకుండా సింగరేణి సంస్థ వ్యవహరించడం, అత్యంత దుర్మార్గమైన వైఖరి అని ఐఎఫ్‌టీయూ భావిస్తుందని అన్నారు. గత రెండు దశాబ్దాలకు పైగా ఐఎఫ్‌టీయూ కార్మికుల పక్షపాతిగా, అనేక అలుపెరగని పోరాటాలని నిర్వహించి సమ్మెల ద్వారా కార్మిక హక్కులను కాపాడుకొని అనేక విజయాలను సాధించిందని అన్నారు. 2023 జనవరి 29న జరిగే ఏడవ రాష్ట్ర మహాసభలలో ఉద్యమ, పోరాటాలను సమీక్షించుకుని, కాంట్రాక్ట్ కార్మిక సంఘం, బలోపేతం చేయడానికి ఈ మహాసభ దిశా దశ పోరాట రూపకల్పన మార్గదిశాన్ని అనుసరించనున్నదని వెల్లడించారు. ఈ మహాసభలు విజయవంతం చేయడానికి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి కందగట్ల సురేందర్, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు, జిల్లా నాయకులు మోతుకూరి మల్లికార్జునరావు, పెద్దపోలు చలపతిరావు పాల్గొన్నారు.

# వార్తా దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఎస్పీ





*పాల్వంచ, జనవరి 22 - ప్రభాతవార్త:*
వార్తా దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్లను పాల్వంచ డీఎస్పీ సత్యనారాయణ, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పటేల్‌లు ఆవిష్కరించారు. వార్తా పత్రికలో వస్తున్న కథనాలను వారు ప్రశంసించారు. ప్రజలకు కళ్లకు కట్టినట్లు నిజాలను బయట పెడుతున్న ఏకైక పత్రిక వార్తా పత్రిక అని అన్నారు. అనంతరం కాంపెల్లి కనకేష్ మాట్లాడుతూ... నిజాలను నిర్భయంగా బయటపెట్టి బాధితుల న్యాయం




జరిగేంత వరకు తన కథనాలతో అధికారుల కళ్లు తెరిపిస్తున్న పత్రిక వార్తా పత్రిక అని అన్నారు. ప్రస్తుత తరుణంలో వార్తా పత్రిక ప్రజల మన్ననలు అందుకుంటోందని చెప్పారు. వార్తా పత్రికకు పూర్వవైభవం వచ్చిందని చెప్పారు. ప్రస్తుతం వార్తా పత్రికలో వస్తున్న అన్ని కథనాలు బాగున్నాయని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, రూరల్ రిపోర్టర్ సంపత్, మున్సిపల్ రిపోర్టర్ క్రాంతికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అండర్ మేనేజర్ గ్రేడ్ ఈ 2 పోస్టుల భర్తీ కొరకు వ్రాత పరీక్ష



*కొత్తగూడెం ప్రభాతవార్త:*
సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న అండర్ మేనేజర్ గ్రేడ్ ఈ 2 పోస్టులను ఇంటర్నల్ అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించారు. 27 పోస్టులకు గాను అర్హులైన 236 అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా 226 మంది అభ్యర్థులు హాజరైయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించారు. సింగరేణి మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం పర్సనల్ రిక్రూట్మెంట్ కె.బసవయ్య, జిఎం విజిలెన్స్ పిచ్చయ్యశాస్త్రి, చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ బి.హనుమంతరావు పర్యవేక్షించారు. ఈ వ్రాత పరీక్ష యొక్క ఫలితాలు వెల్లడి తెలంగాణ హైకోర్టు యొక్క మధ్యంతర ఉత్తర్వుల అనుసరించి తాత్కాలికంగా నిలిపివేయబడినవి. ఈ పరీక్ష ఫలితాల విడుదల తదుపరి తెలంగాణ హైకోర్టు యొక్క ఉత్తర్వులను అనుసరించి ఉండునని జీఎం పర్సనల్ రిక్రూట్మెంట్ కే.బసవయ్య తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో డిజిఎం పర్సనల్ ధన్‌పాల్ శ్రీనివాస్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శారద, ఎస్ఎస్ఓ పివిఎస్ శాస్త్రి, పర్సనల్ మేనేజర్ వేణుగోపాల్, డిప్యూటి మేనేజర్ ఐటి చంద్రశేఖర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సైన్, సీనియర్ పిఓలు సంతోష్‌కుమార్, పాషా, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ

*పాల్వంచ ప్రభాతవార్త:*



ఈనెల 29వ తారీఖున కొత్తగూడెం క్లబ్ ఆవరణలో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను పాల్వంచ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలవాది ప్రకాష్ ఆవిష్కరించారు. తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గండవనేని సతీష్ ఆహ్వాన పత్రికను అందజేశారు. సమాజానికి పనికివచ్చే కార్యక్రమాలు ఇంకా ఎన్నో ఎన్నో చేయాలని, వారికి పాల్వంచ చాంబర్ ఆఫ్ కామర్స్ తరుపున ఎప్పుడూ కూడా మద్దతుగా నిలుస్తామని ప్రకాష్ తెలియజేశారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం

*కొత్తగూడెం ప్రభాతవార్త:*
ఈ నెల23వ తేదీ అనగా సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమం సమీకృత జిల్లా అధికారుల సముదాయపు కార్యాలయంలో నిర్వహించనున్నట్లు డిఆర్ఓ అశోక్ చక్రవర్తి తెలిపారు. కావున ప్రజలు వారి ఫిర్యాదుకు సంబంధించిన అంశంపై లిఖిత పూర్వకంగా అందజేయాలని ఆయన చెప్పారు. ఉదయం 10:30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్ని శాఖల జిల్లా అధికారులు సహకాలంలో హాజరు కావాలని ఆయన సూచించారు.

## గౌతమ్‌పూర్‌లో మాలల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

*చుంచుపల్లి, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని గౌతమ్‌పూర్‌లో మాలల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. సమ్మేళన కార్యక్రమానికి భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ యశోద భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల రవీందర్ అధ్యక్షతన జరిగిన సమ్మేళనంలో చుంచుపల్లి మండలంలోని త్రిఇన్‌క్లైన్, ఫోర్ ఇంక్లైన్, ధన్బాద్, రుద్రంపూర్, గౌతమ్‌పూర్, పెనగడప గ్రామాలకు చెందిన మాల సామాజికవర్గ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర, జిల్లా, మండల, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సేవా భారతి ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ

*జూలూరుపాడు ప్రభాతవార్త:*
సేవా భారతి ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఒరిస్సా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుండి వచ్చిన గొత్తి కోయలకి దుస్తులను పంపిణీ చేశారు. సుమారు 300 మందికి టీషర్టు, ఫ్యాంట్లు,. డ్రెస్సులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఈసం ప్రసాద్, సోడే శ్రీరామ్, వజ్జా బేబీ, ప్రేమలత, తెల్ల మహేష్, బుర్ర సుధీర్, వాసు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో కార్పోరేట్ స్థాయి విద్య

**-47వ వార్షికోత్సవ వేడుకల్లో**

**జీఎం ఎడ్యుకేషన్ ఎన్.వెంకటేశ్వర్లు**

ఇల్లెందు, ప్రభాతవార్త: సింగరేణి పాఠశాలలో సాధారణ పీజులతోనే విద్యార్ధులకు కార్పోరేట్‌కు ధీటుగా విద్యను అందిస్తున్నట్లు సింగరేణి ఎడ్యుకేషన్ జీఎం ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. ఇల్లెందు సింగరేణి పాఠవాల 47వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జీఎం ఎడ్యుకేషన్ ఎన్.వెంకటేశ్వర్‌రావు ముఖ్యఅతిధిగా హాజరవ్వగా, అతిథులుగా ఏరియా జీఎం షాలేం రాజు, జనరల్ మేనేజర్(ఐఆర్‌అండ్‌పీఎం)ఎ.ఆనందరావు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి పాఠశాల విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా విద్యతోపాటు సహపార్య అంశాలలోనే జిల్లా, రాష్ట్ర, దేశ స్థాయిలో సత్తాచాటుతూ సింగరేణి ఖ్యాతిని గౌరవాన్ని నిలబెడుతున్నారన్నారు. సింగరేణి పాఠశాలలో భారత్ స్కౌట్స్, ఎన్‌సీసీ, క్రీడలు,



వైజ్ఞానిక ప్రదర్శనలో ఇతర పాఠశాలలకంటే అగ్రభాగాన ఉన్నారని తెలిపారు. చదువుతోపాటు అన్ని విభాగాల్లో రాణిస్తున్న సింగరేణి పాఠశాలలకు సింగరేణి యాజమాన్యం భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు సిద్దంగా ఉందన్నారు. విద్యార్ధులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాల సాధనకు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఉపాధ్యాయుల సలహాలు, సూచనలను పాటిస్తూ పరీక్షల్లో సత్తా చాటాలని తెలిపారు. సాధారణ స్థాయి ఫీజులతో అత్యుత్తమ విద్యను అందిస్తున్న సింగరేణి పాఠశాల విద్యార్ధులు పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించి సంస్థ, పాఠశాల పేరు ను నిలబెట్టాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్ధుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం వివిద పోటీలలో ప్రతిభ కనబరిచన విద్యార్ధులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సేవ అధ్యక్షురాలు మధురవాణి, శేఖర్‌బాబు(డీజీఎం), ఆనంద్(ఎస్.ఈ), సినియర్ పర్సనల్ ఆఫీసర్స్ జి.శ్రీహరి, పి.కృష్ణ, ఎం.టి (పర్సనల్)సాయిస్వరూప్, ప్రధానోపాధ్యాయులు టి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సుధాకర్, మేరి, విష్ణుప్రియ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనత నిర్మూలనకు రాజశ్రీకోళ్ళ గుడ్లు దివ్య ఔషధం

**-ఐఆర్‌సీఎస్ జిల్లా కో.ఆర్డినేటర్**

**డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు**

**-కొండరెడ్లకు ఐఆర్‌సీఎస్**

**ఆధ్వర్యంలో రాజశ్రీకోళ్ళు పంపిణీ**

భద్రాచలం ప్రభాతవార్త : అత్యంత వెనుకబడిన ట్రైబల్ గ్రూప్స్ కొండారెడ్డి గ్రామాలలో 2400 రాజశ్రీ కోళ్ళను ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) భద్రాద్రికొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కో.ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు



మాట్లాడుతూ .. కొండారెడ్డి గ్రామాలలో రక్తహీనత ఎక్కువగా ఉందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఐఆర్‌సిఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు తమిళ్‌సై సౌందరాజన్ గుర్తించి వారికి న్యూట్రిషన్ ఇంటర్ వెకేషన్ ప్లాన్ తయారు చేసి రాజశ్రీ కోళ్ళను పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు. ఈ కోడిగుడ్లు తినుట వలన రక్తహీనత తగ్గుతుందని, రక్తహీనత నిర్మూలనలో రాజశ్రీ కోడిగుడ్లు దివ్య ఔషధంగా పనిచేస్తాయని అన్నారు. రాజశ్రీ కోళ్ళను పాతరేడ్డిగూడెం, బంగారిగూడెం, నడిమిరెడ్డిగూడెం, శంధ్దగోతుల గూడెం, తిరుమలకుంట, రెడ్డిగుంపులలోని మొత్తం 240 లబ్ధిదారులకు 2400 కోళ్ళను రాజభవన్ తెలంగాణ ద్వారా పంపిణీ చేశామన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ పొతరెడ్డిగూడెం యడ్ల మహేశ్వరరెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం సభ్యులు వై.సూర్య నారాయణ, ఎం.పూర్ణచంద్రరావు, రవి, వెటర్నరీ యునివర్సిటీ డైరెక్టర్ బి.యాకాంబరం, ప్రొఫెసర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ రమణ, ఎపీఓ ఐటిడిఎ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'బలప్రదర్శన'కే ఆత్మీయ సమ్మేళనాలా..?

**-ఒకే రోజు ఎమ్మెల్యే, పొంగులేటి**

**వర్గాల ఆత్మీయసమ్మేళనాలు**

**-సమ్మేళన ఏర్పాట్లలో**

**తలామునకలైన**

**ఇరువర్గాల నాయకులు**

**-పట్టణ, గ్రామాల్లో విస్తృత ప్రచారాలు**

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: మొన్న ఖమ్మం వేదికగా తుమ్మల, పొంగులేటి వర్గాలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మరువకముందే నేడు ఇల్లెందులో ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, జడ్పీచైర్మన్ కోరం కనకయ్యలు వేర్వేరుగా పట్టణంలో ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేస్తుండటంతో బీఆర్‌ఎస్ వర్గాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుందనే చెప్పొచ్చు. ఇటీవల ఖమ్మంలో బీఆర్‌ఎస్ ఆవిర్భావం తర్వాత ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ సందర్భంగా సభ సక్సెస్‌తో ఉత్సాహంగా ఉన్న బీఆర్‌ఎస్ శ్రేణులకు ప్రస్తుతం ఇల్లెందులో ఏర్పాటు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుల వేర్వేరు ఆత్మీయ సమ్మేళనాలు వారి



బలాబలాలను ప్రదర్శించుకునేందుకే అని సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఒక వైపు సిట్టింగులకే సీట్లు అంటూ సీఎం కేసీఆర్ చెప్పిన నేపథ్యంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే కోరం పర్యటనలు సర్వత్రా చర్చనీయాంశంగా మారిందనే చెప్పొచ్చు. బహిర్గతంగానే నిన్నటి వరకు జరుగిన వర్గపోరు నేడు ఆత్మీయ సమ్మేళనంతో మరింత బలంగా ప్రజల్లోకి వెళ్లే అవకాశం లేకపోలేదు. అందులోను ఇటీవల ఖమ్మంలో జరిగిన భారీ బహిరంగ సభ నేపథ్యంలో పొంగులేటి, కోరం కనకయ్య ఇద్దరూ సభకు హాజరకాకపోవడం ఇద్దరు ఒకే వేలో ముందుకు సాగుతున్నారన్న ప్రచారానికి మరింత బలం చేకూరినట్లేంది. ఈ నేపథ్యంలో సిట్టింగులకే ఎమ్మెల్యే టికెట్టు అంటూ కేసీఆర్ మొదటి నుంచి చెప్తూ వస్తున్న నేపథ్యంలో ఎలాగైనా ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందాలనే ధీమాతో కోరం సైతం పొంగులేటి అడుగు జాడల్లో నడుస్తున్నార నడంతో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఇప్పటి వరకు పార్టీ మారడంపై ఏ పార్టీలో చేరతారనే దానిపై స్పష్టం లేకపోయినప్పటికీ తమ బలాన్ని నిరూపించు కోవాలనే ఉద్దేశ్యంతో పొంగులేటి, కోరం ఇల్లెందులో ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇటు ఎమ్మెల్యే వర్గీయులు సైతం తాము దేంట్లో తీసిపోకూడదనే ఉద్దేశ్యంతో పురపాలక పాలకవర్గం కొలువుదీరి మూడు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా పట్టణ ప్రజలతో మమేకమై ఆత్మీయంగాకలిసేందుకు ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా ఇల్లెందులో సోమవారం నిర్వహించబోతున్న ఆత్మీయ సమ్మేళనాలకు సంబందించి ఏ వర్గానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరవుతారనే ఉత్సూకత మాత్రం అందిరిలోను ఉందనే చెప్పొచ్చు.

# కళ్యాణలక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి

తల్లాడ, జనవరి 22, ప్రభాతవార్త



తల్లాడ రైతు వేదికనందు మండలానికి చెందిన 51 మంది అర్హులైన లబ్దిదారులకు మంజూరైన యాభై ఒక లక్షా ఐదు వేల తొమ్మిది వందల పదహారు రూపాయలు విలువల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులు 38 మందికి మంజూరైన రూ. 18,50,000/-ల విలువగల చెక్కులను లబ్దిదారులకు ఆదివారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. తల్లాడ మేజర్ గ్రామపంచాతీకి రూ. 10 కోట్లు కేటాయించడం హర్షణీయం అన్నారు. ఒక నెల రోజుల వ్యవధిలో తల్లాడ మండలంలో రూ. 57 కోట్లు నిధులు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపిపి దొడ్డా శ్రీను, జట్పీటీసి దిరిశాల ప్రమీల, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, జి. శ్రీలత, ఎస్సై సురేష్, దూపాటి భద్రరాజు, దగ్గుల రఘుపతిరెడ్డి, గిర్దావర్ రాధిక, శ్రీనివాసాచారి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, పెరిక నాగేశ్వరరావు, సర్పంచ్‌లు తూము శ్రీను, శీలం కోటారెడ్డి, జొన్నలగడ్డ కిరణ్, పద్దం నిర్మల, అయిలూరి లక్ష్మి, రుద్రాక్ష బ్రహ్మం, జీవీఆర్, చల్లా నాగులు, దిరిశాల దాసురావు, మువ్వా మురళిధరరావు, కేతినేని చలపతి, గుండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రామయ్యను దర్శించుకున్న ఏపీ ఉమెన్స్ డెవెలప్‌మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కమిషనర్ డైరెక్టర్

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉమెన్స్ డెవెలప్‌మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ డైరెక్టర్ ఏ.సిరి (ఐఏఎస్) కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు, అర్చకులు మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా శ్రీస్వామి వారి ధ్వజస్థంబాన్ని దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. అంతరాలయంలోని శ్రీసీతారామలక్ష్మణులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలో ఉన్న గల శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేద పండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్ధ ప్రసాద వితరణ గావించారు. దేవస్థాన అదికారులు శాలువాతో సత్కరించి శ్రీభద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి మెమోంటోను బహూకరించారు.



# అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

**-టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు**

ఆళ్లపల్లి ప్రభాతవార్త: ప్రగతి భవన్ 317 జీవో బాధిత స్పౌట్ ఉపాధ్యాయులు ముట్టడి కార్యక్రమం చేస్తారని ముందస్తుగా టిపిటిఎఫ్ సంఘం నాయకులను అరెస్టు చేయడం సరైనది కాదని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు అన్నారు. ఆదివారం సమావేశంలో వారు మాట్లాడుతూ.. భారతదేశంలో ఉపాధ్యాయ సంక్షేమం ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం పాటుపడుతున్న టిపిడిఎఫ్ సంఘం నాయకులను అరెస్టు చేయడం సరైనది కాదని, అరెస్టు చేసిన నాయకులను బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఖమ్మం నగరం రాష్ట్రానికి ఆదర్శ:మంత్రి పువ్వాడ

### 75ఏళ్ళలో జరగని అభివృద్ధి 7ఏళ్ళలో జరిగింది

### నాడు కనీస సౌకర్యాలు లేని ఖమ్మం నేడు కార్పొరేషన్లకు రోల్ మోడల్

### కేసీఆర్, కేటీఆర్ సహకారంతోనే ఇంతటి అభివృద్ధి సాధ్యం

### ఖమ్మంలో రూ. 2.28కోట్లతో సెంట్రల్ డివైడర్, లైటింగ్‌ను ప్రారంభం

### మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం కార్పొరేషన్, జనవరి 22, ప్రభాతవార్త :

ఖమ్మం నగరంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి యావత్ రాష్ట్రానికే ఆదర్శమని రాష్ట్ర రవానా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 58వ డివిజన్ రాపర్తి నగర్ సెంటర్ నుండి టీఎన్‌జీవోఎస్ కాలనీ వరకు రూ. 2.28కోట్లతో నిర్మించిన సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్‌ను మంత్రి పువ్వాడ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గడిచిన 8ఏళ్ళలో రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం అభివృద్ధికి రూ. కోట్లు విడుదల చేసిందన్నారు. 75ఏళ్ళలో జరగని అభివృద్ధి కేవలం 7ఏళ్ళలోనే సాధ్యమైందన్నారు. ఖమ్మం ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాడు ఖమ్మం నగరం అత్యంత దారునమైన దుస్థితిలో సరైన రోడ్లుయ లేక, త్రాగునీరు రాక ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు, ఇరుకైన దారులు, రోడ్ల మీద చెత్త చెదారంతో దుర్గంధ భరితంగా ఉండేదన్నారు. సొంత ఇంటిని శుభ్రం చేసుకున్న మాదిరిగా ఒక్కొక్కటిగా అభివృద్ధి చెసుకుంటూ నేడు ఖమ్మం రాష్ట్రానికి ఆదర్శంగా నిలవటం గర్వంగా ఉందన్నారు. తాను ఖమ్మం అభివృద్ధిలో భాగస్వాములు అయి తన వంటి కర్తవ్యంగా ఖమ్మంను టైర్ సిటీస్ వరుసలో నిలపాలని దృడంగా సంకల్పించుకున్నానని అది నేడు ఆచరణలో చేసి చూపించగలిగామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పురపాలక మంత్రి కేటీఆర్ సహకారంతో నేడు ఖమ్మం రాష్ట్రంలోని అఇన్న కార్పొరేషన్‌కు ఆదర్శంగా నిలవడం మనకు గర్వకారణ మన్నారు. ఖమ్మం నగరంలో ఒకప్పుడు వాటుర్ ట్యాంకులు గల గల మంటూ తిరుగుతూనే ఉండేవి. ఇప్పుడు ఉన్నాయా...? ఎక్కడైనా కనిపించాయా..? చెప్పాలన్నారు. నగరంలో వేసవిలో అసలు కరెంట్ ఉండేదే కాదు... కానీ ఇప్పుడు రెప్పపాటున కరెంట్ పోతుందా...? ఆపార్ట్‌మెంట్‌లలో ఎప్పుడూ జనరేటర్లు నడస్తానే ఉండేవి. ప్రతి ఇంట్లో ఇన్వెటర్లు నడుస్తానే ఉండేవి. గత ప్రభుత్వాలు పరిశ్రమలకు పవర్ హాలిడ్ ఇచ్చేవారు. ఇప్పుడు అవన్నీ ఉన్నాయా...? గమనించాలన్నారు. ఖమ్మం నగరం చిన్న చిన్న రోడ్లతో ట్రాఫిక్ సమస్యలతో ఉండేది... ఇప్పుడు ఎక్కడైన ఏ రోడ్డు చూసినా విశాలంగా ఉన్నాయి. రోడ్లు విస్తరించాం... ఖమ్మంలో సరైన స్మశాన వాటిక ఒక్కటి కూడా ఉండేది కాదు. కానీ ఇప్పుడు బల్లెపల్లి, కాల్వవోడ్డు వైకుంఠదామంల ముందు సెల్ఫీలు తీసుకంంటున్నారని గుర్తు చేశారు. ఖమ్మం ప్రజలకు చిన్న పిల్లలకు ఆహ్లాదం కోసం ప్రతి డివిజన్లలో పార్కులు, అందులో ఓపెన్ జిమ్‌లు, పబ్లిక్ టాయిలెట్స్, త్రాగునీరు, ఇలా అనేక వసతులు అందుబాటులోకి తీసుకొచ్చామని, తెలంగాణ ప్రభుత్వం ఖమ్మం ప్రజా అవసరాల కోసం అభివృద్ధి కోసం రూ. 1800కోట్లు నిధులు ఇచ్చిందన్నారు. నగరంలో ప్రాంతాల్లో పార్కులు, ఓపెన్ జిమ్‌లు, పబ్లిక్ టాయిలెట్స్, వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌లు, అన్ని ప్రాంతాలలో రైతు బజార్‌లు, వాక్ వేలు, సెంట్రల్ లైటింగ్‌లు, వైకుంఠదామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పుట్‌పాత్‌లలో కూడళ్ళు, ఇలా అనేక అభివృద్ధి పనులు చేసుకుని ప్రజలకు మెరుగైన వసతులు,సౌకార్యాలు అందిస్తున్నామన్నారు.

# కాంగ్రెస్ పార్టీకు పూర్వవైభవం తెస్తాం

### -టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



సుజాతనగర్, ప్రభాతవార్త :

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని మళ్ళీ బలోపేతం చేసి పూర్వవైభవం సాధించే దిశగా పాఈర్ట నాయకత్వం కార్చారణ రూపొందించిందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యరావు థాక్రే, టీపీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డి, సీఎల్‌పీ నాయకులు భట్టి విక్రమార్క తదితర కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశ్యం చేశారని నాగా సీతారాములు వెల్లడించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం తాను చేస్నుత్న కార్యక్రమాలను, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యరావు థాక్రేకు వివరించారు. ఈ నెల 26 నుండి హత్ సే హత్ జోడో యాత్ర నిర్వహిస్తున్నట్టు టీపీసీసీ ఛీప్ రేవంత్‌రెడ్డి వెల్లడిచారని, హత్‌సే హత్ జోడో యాత్రలో భాగంగా ఫిబ్రవరి 6 నుండి రెండు నెలల పాటు పాదయాత్ర ఉంటుందని తెలిపారు. భద్రాచలం నుండి రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క పాదయాత్ర ప్రారంభిస్తా రని అన్నారు.భద్రాచలంలో భారీ బహిరంగ సభకు ప్రియాంక గాంధీ హాజరవుతారని పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త దశదిశల పార్టీ వైభవాన్ని చాటే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా పాదయాత్ర, బైక్‌ర్యాలీ తదితర కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టబోతున్నట్లు స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ సత్తా రాష్ట్ర, జాతీయ నాయకులకు తెలిసేలా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటే విధంగా ప్రణాళికలు రచించినట్లు పేర్కొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల సమస్యలు వెంటనే పరిష్కరించాలి -ఎస్ఎఫ్ఐ

పినపాక ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి వీరభద్రం డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఎల్చిరెడ్డిపల్లి పాఠశాల విద్యార్థులతో ఎల్చిరెడ్డిపల్లి నుండి భద్రాచలం వరకు పాదయాత్ర కార్యక్రమం చేపట్టారు. విద్యార్థి సంఘం నాయకులు వీరభద్రం మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు సరైన వసతి సౌకర్యలు కల్పించాలని, విద్యార్థుల రోజువారి మెనూ ధరలు పెంచడమే కాకుండా నాణ్యమైన భోజనం



అందించాలని, అదే విధంగా ఇటీవల ఐటిడిఏ పిఓ సస్పెండ్ చేసిన ఎల్చిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, వార్డెన్లను తిరిగి వీధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలతో పాదయాత్ర నిర్వహించటం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు, పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

### -విద్యార్థుల సమస్యలపై స్పందించిన ఎంపీపీ

మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించిన పాదయాత్రకు స్పందించిన మండల ఎంపీపీ గుమ్మడి గాంధీ విద్యార్థుల సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎల్చిరెడ్డిపల్లి నుండి భద్రాచలం పాదయాత్రగా వెళ్తున్న ఆశ్రమ పాఠశాల విద్యార్థులను తిరిగి పాఠశాలకు తరలించారు.




# తాతా నిఖిల్‌కు నివాళులు: మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 22, ప్రభాతవార్త :



బెంగుళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడు తాతా నిఖిల్ మృతి చెందారు. ఈ మేరకు తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలోని నివాసంకు వెళ్ళి వారి కుటుంబాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాడ సానుభూతిని తెలిపారు. అనంతరం నిఖిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్ధించారు. ఎమ్మెల్సీ తాతా మధుసుదన్, సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్ నాగండ్ల కోటి, తాతా వెంకటకృష్ణయ్య పాల్గొన్నారు.

# నేడు నూతన కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే

### జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం, జనవరి 22, ప్రభాతవార్త :

ప్రతి సోమవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే గ్రీవెన్స్‌డేను నేటి సోమవారం నుండి సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం (ఐడీఓసీ), వివి పాలెంలో నిర్వహిం చనున్నట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ధరఖాస్తుదారులు గమనించి సహకరించాలని, గ్రీవెన్స్‌డేలో దరఖాస్తుల సమర్పణకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం, వివి పాలెంకు రావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# " చెస్ " పోటీలు ప్రారంభం

ఖమ్మం (విద్యావిబాగం, జనవరి 22, ప్రభాతవార్త :

విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలను వెలికితీసి సుశిక్షితులుగా తయారు చేయడమే లక్ష్యంగా హార్వెస్ట్ విద్యా సంస్థల్లో "చెస్" పోటీలను కరుణగిరి సమీపాన గల హార్వెస్ట్ స్ప్రింగ్ లిప్ హైస్కూల్‌లో హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్ పార్వతిరెడ్డిలు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రైమరీ 4,5వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ఈ నెల 29వ తేదీ 6 నుండి 9వ తరగతి హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ఈ చెస్ పోటీలకు 5రౌండ్లుగా నిర్వహిస్తున్నట్లు హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్ పార్వతిరెడ్డిలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు చదువుతోపాటు క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి ప్రతిరోజు పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులచే సీసీఏ (కరాటే, చెస్, యోగా, డ్రాయింగ్, ఆర్ట్, క్రాఫ్ట్) శిక్షణా తరగతులను తమ విద్యాసంస్థలలో నిర్వహిస్తున్నామని, వారి వారి అభిరుచికి అనుగుణంగా వారు ఎంచుకున్న రంగాల పట్ల శిక్షణను ఇస్తూ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## శ్రీసీతారామాచంద్ర స్వామి ఆలయానికి విరాళం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22:



మణుగూరు మున్సిపాలిటీలోని శివలింగాపురం గ్రామంలోని శ్రీసీతారామాచంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు విరాళం అందజేసినట్లు ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మణుగూరు వైస్ ఎంపీపీ కేవీరావు, ఉప సర్పంచులు ఎస్‌కే బాజీ, కనకయ్య, తరుణ్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఎస్సీ నాయుడు, టి.రామిరెడ్డి, బానోతు లక్ష్మణ్, టీవీ సుబ్బారెడ్డి, నిట్టా జీవరత్నం, పల్లపు తిరుమలేష్, దొడ్డపనేని మధుకుమార్, పాతూరి వెంకన్న, జి.రాజేంద్రప్రసాద్, మైబూబ్ పాష, కటుకూరి శ్రీనివాస్, పూనెం చంద్రశేఖర్, తమ్మిశెట్టి సాంబ, రవి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి22:



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చేతుల మీదుగా ఆదివారం మణుగూరు మండలంలోని నిరుపేద విద్యార్థినీ రాపర్తి అనూషకు శ్రీవిద్య విద్యాసంస్థల ఛైర్మన్ నూకారపు రమేష్ రూ.4వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యం బాబు, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, కుడితిపూడి కోటేశ్వరరావు, బర్ల సురేష్, రమణ, హరిగోపాల్, రంజిత్, సురేంద్ర పటేల్, సాయిచరణ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో 50 కుటుంబాలు చేరిక

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి22:

మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో ఇద్దరు వార్డు సభ్యులతోపాటు వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాల వారు ఆదివారం మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయన అందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యం బాబు, బొలిశెట్టి నవీన్, మట్టపల్లి సాగర్, గువ్వ రాంబాబు, పప్పుల ప్రసాద్, రమేష్, సతీష్, కుంజా రంగన్న, వరదయ్య తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి22:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలో వచ్చే నెల 23 నుంచి 26 వరకు జరుగు శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు ఏరియా అధికారులు చేయాలని ఏరియా జీఎం జి.వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి సంవత్సరం బ్రహోత్సవాలు ఎంతో వైభవోపేతంగా నిర్వహించడం జరుగుతుందని ఈ ఏడాది కూడా అత్యంత ఘనంగా బ్రహోత్సవాలు జరపాలన్నారు. ఈ



సమావేశంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏరియా అధికారులు జి.నాగేశ్వరరావు, లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, నర్సి రెడ్డి, డి.వెంకటేశ్వర్లు, ఎస్.రమేష్, డాక్టర్ శేషగిరిరావు, ఏరియా కార్మిక సంఘాల నాయకులు డీ.వీరభద్రం, కాపా శివాజీ, నాగరాజు, వెంకటరత్నం, ఈశ్వర్‌రావు, రవీందర్‌రావు, కిషన్, నాసర్‌పాష తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలందరూ ఐక్యంగా ఉండాలి

## -పినపాక నియోజకవర్గ మాదిగల ఐక్య వేదిక అధ్యక్షులు రాంమూర్తి

పినపాక, ప్రభాతవార్త, జనవరి22:

మాదిగలందరూ ఐక్యంగా ఉండి జాతి సమస్యల పరిష్కారం కోసం, జాతి గౌరవం కోసం ముందుకు పోవాలని పినపాక నియోజకవర్గ మాదిగల ఐక్య వేదిక అధ్యక్షులు రావులపల్లి రాంమూర్తి అన్నారు. ఆయన ఆదివారం మండలంలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన మాదిగల ఐక్య వేదిక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 30న మణుగూరులో మాదిగల ఐక్య వేదిక కార్యాలయం ప్రారంభించనున్నట్లు తెలిపారు. మాదిగలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నైనారపు నాగేశ్వరరావు, బోయిళ్ల రమణయ్య, నల్లగట్ల రఘు, సాంపెల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# కవిత పర్యటన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అరెస్ట్

భూపాలపల్లి, జనవరి 22, ప్రభాతవార్త

ఎంఎల్సీ కవిత, మంత్రి సత్యవతిరాథోడ్ పర్యటన సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ముందస్తుగా కాంగ్రేస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. అంతేకాకుండా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంకు వస్తున్న క్రమంలో ఐఎన్‌టియుసి కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో బట్టు కర్ణాకర్, మట్టెవాడ సురేష్, అనూప్, కార్తీక్‌రాజు, తిలక్, నవీన్, రిజ్వాన్, సాయిరాం, వేణు, రితీష్, అజయ్, సతీష్, అంజి, రజనీకాంత్, పార్థీవ్ ఉన్నారు.



## విద్యుత్ బిల్లులను వెంటనే రద్దు చేయాలి

పరకాల, జనవరి 22, ప్రభాతవార్త

అడీషనల్ కంజమ్సన్ డిపాజిట్ పేరిట పెంచిన విద్యుత్ బిల్లులను వెంటనే రద్దు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు మార్త భిక్షపతి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కేసిఆర్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం కేసిఆర్ ప్రభుత్వం చారాన ఖర్చు చేసి బారాన దండుకుంటుందని దుయ్యబట్టారు. గృహ విద్యుత్ వినియోగదారుల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరే ఇందుకు నిదర్శనమన్నారు. ఏసీడీ బిల్లులను చూసి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారన్నారు. విద్యుత్ వినియోగంతో సంబంధం లేకుండా వినియోగదారుడైతే చాలన్నట్లు విద్యుత్ పంపిణీ సంస్థ వ్యవహరించడం దారుణమన్నారు. విద్యుత్ పాటు ఏసీడీ మొత్తాన్ని కూడా చెల్లించాలని ప్రజానీకాన్ని సంబంధిత శాఖ సిబ్బంది ఒత్తిడి చేయడం అన్యాయమన్నారు. వేలల్లో వచ్చిన బిల్లులను చెల్లించలేని పరిస్థితుల్లో ప్రజానీకం ఉందన్నారు. ఏడుసార్లు విద్యుత్ బిల్లులను పెంచి షాక్ ఇచ్చిన కేంఆర్ ప్రభుత్వం ఇది చాలదన్నట్లు కస్టమర్ చార్జీలు, డెవలప్‌మెంట్ చార్జీలతో వినియోగదారులను అడ్డగోలుగా దోచుకుందని విమర్శించారు. తక్షణమే ఏసీడీ ద్యూబిల్లులను రద్దు చేయాలని, లేనట్లయితే ఆందోలన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.


## కుంకుమేశ్వరస్వామిని దర్శించుకున్న ఎన్జీవోస్ కాలనీ వాసులు

పరకాల, జనవరి 22, ప్రభాతవార్త

పరకాలలో ప్రసిద్ధశైవ క్షేత్రముగా విరాజిల్లుతున్న శ్రీ కుంకుమేశ్వరస్వామి దేవస్థానమును హనుమకొండ ఎన్జీవోస్ కాలనికి చెందిన 30 కుటుంబాలు ఆదివారం స్వామివారి దర్శనానికి ఆలయ ఛైర్మన్ గందె వెంకటేశ్వర్లు వారిని సాదరంగా ఆహ్వానించి ఆలయ అర్చకులు కోమాళ్లపెల్లి నాగభూషణ శర్మ ఆధ్వర్యంలో స్వామివారి దర్శనము తీర్థప్రసాద వితరణ అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ పరకాల పట్టణ, పరిసర గ్రామాల జర్నించి స్వామివారి కృతపతో ఆయురారోగ్యాలతో హన్మకొండల స్థిరపడ్డామన్నారు. చాలా రోజుల తర్వాత స్వామివారి దర్శనంకు వచ్చామని ప్రస్తుతం ఆలయం సర్వాంగ సుందరంగా భక్తులకి ఆహ్లాదాన్ని కలిగించే విధంగా ఉందని ఈ మార్పుకు కారణమైన ఆలయ ఛైర్మన్ గందె వెంకటేశ్వర్లును అభినందించారు.

ఈ కార్యక్రమంలో ముదిగాల దేవేందర్‌రావు, మురళీధర్‌రెడ్డి, రమేష్, మధూకర్‌రావు, నారాయణ, ఆవుల రాంరెడ్డి, రాఘవులు, రావర్ల కిరణ్, బాల్నె రమేష్, లింగంపల్లి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలపై జీఎం సమీక్షా సమావేశం



**ఇల్లెందు, ప్రభాతవార్త:**
74వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై ఇల్లెందు ఏరియా జీఎం షాలేం రాజు ఏరియా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆదివారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 26వ తేదీన నిర్వహించనున్న 74వ గణతంత్ర వేడుకలను విజయవంతం చేసేందుకు అన్ని విభాగాల అధికారులు భాగస్వామ్యం కావాలన్నారు. రన్స్ అండ్‌గోల్స్ స్టేడియంలో నిర్వహించబోయే వేడుకలకు సంబందించి ముందుగా జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం, ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలపై సమీక్షా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో అధికారులు ఎస్వోటూ జీఎం మల్లారపు మలయ్య, అధికారుల సంఘం అధ్యక్షులు పి.శ్రీనివాసు, ఏజిఎం(ఈఅండ్ఎం) జి.ప్రభాకర్, డీజీఎం(పర్సనల్)మోహన్‌రావు, ఏరియా సివిల్ అధికారి, డాక్టర్ ఆదినారాయణ, ఏరియా సర్వే అధికారి బాలాజీ నాయుడు, శేఖర్‌బాబు, ఆనంద్, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా కంటి పరీక్షలు



**వైరా, జనవరి22,ప్రభాతవార్త:**
లయన్స్ ఐ హాస్పిటల్ నందు 5 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు. ఫాస్ట్ జిల్లా గవరర్నర్ లయన్స్ ఐ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చొరవతో ఆపరేషన్‌లు నిర్వహించారు. చైర్మన్ మురళీకృష్ణ మాట్లాడుతూ అన్ని అవయవాలు కన్నా కన్ను చాలా ముఖ్యమైందని అన్నారు. నిరుపేదలను అన్నివేళలా ఆదుకుంటామని, గత 6 సంవత్సరాలుగా లయన్స్ కంటి హాస్పిటల్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్‌లు తక్కువ ఫీజులో ఆపరేషన్‌లు నిర్వహించామని చైర్మన్ తెలిపారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి పలుసూచనలు జాగ్రత్తలు వివరించారు. ఉచితంగా ఆపరేషన్‌లు నిర్వహించి కంటిచూపును ప్రసాదించిన మురళీకృష్ణకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఐ హాస్పిటల్ నిర్వాహకులు వుంద్రు శ్యామ్‌బాబు, వరలక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ సేవలకు జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

**- వీఆర్వోల రద్దుతో ప్రమోషన్లకు బ్రేకు**
**-రెండేళ్ల కింద అసెంబ్లీలో ప్రకటించిన సీఎం కేసిఆర్**
**-దిక్కుతోచని స్థితిలో 3వేల వీఆర్ఏలు**

**పరకాల- ప్రభాతవార్త**
గ్రామ సేవకుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతోంది. అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు ఇచ్చిన హామీ ఆచరణకు నోచుకోలేదు. తమ సమస్యల కోసం నిరవదికంగా దీర్ఘకాలం సమ్మె చేసిన హామీల మాటలు అణిచివేతకు గురవుతున్నారు. సీఎం కేసిఆర్ ఇచ్చిన హామికి ఎనిమిదేళ్లు అవుతున్నా అమలు కావడం లేదు. ఎద్లు గడిచినా జీతాలు పెరగకపోవడంతో వారి జీవితాలు దుర్భరంగా మారాయి. డిగ్రీ, పీజీ క్వాలిపికేషన్లతో పాటు సర్వీస్ సీనియార్టీ ఉన్న డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్ఏలు ప్రమోషన్లకు నోచుకోవడం లేదు. గత ఏడాది జనవరిలో రెవిన్యూ శాఖలో 190 మంది డిప్యూటి తహసీల్దార్లకు తహసీల్దార్లుగా ప్రమోషన్లు ఇచ్చి మిగతా కేడర్ వారిని పక్కన పెట్టడం, భూ రికార్డుల ప్రక్షాళన, దరనిపోర్టల్ రూపకల్పన ద్వారా రెవిన్యూశాఖ రిఫామ్స్ తెచ్చిన సర్కార్.. ఆ శాఖ ఉద్యోగులను పట్టించుకోవడం లేదు. సమాజంలో అట్టడుగు స్థాయి నుంచి సుంకరిసేతు సింధు నీరటిలతో వీఆర్ఏలుగా రూపాంతరం చెందిన ఆ సేవకుల బతుకు వివిధ శాఖల అధికారుల చెప్పు చేతుల్లో నలిగిపోతోంది. తొలుత వీఆర్ఏల పేరుతో 20వేల మందిని వారసత్వంగా ఎంపిక చేసుకున్నారు. చాలీచాలని వేతనంతో రెవిన్యూశాఖలో రకరకాల సేవలందిస్తున్నారు. తెలంగాణ ప్రబుత్వం వచ్చాక సుమారు మూడువేల మందిని వీఆర్ఏలుగా విధుల్లో నియమించారు. ప్రస్తుతం 23వేల మంది వీఆర్ఏలుగా విధులు అందిస్తున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం వీఆర్వో పోస్టులను రద్దు చేసి వారికి వివిధ ప్రభుత్వ శాఖలో నియమించడం గమనార్హం. అయినా వారి విధుల నిర్వాహణ మారలేదు. ఇప్పటికీ సేవకులుగానే విదులు కొనసాగించడం గమనార్హం. ఒక వైపు పని భారం, వెట్టిచాకిరి ఇచ్చే చాలిచాలని వేతనంతో జీవన్మరణ సమస్యలతో వీఆర్ఏలు జీవనం గడుపుతున్నారు. వయోపరిమితి దాటిన వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని, అర్హులైన వారి పదోన్నతులు కల్పిస్తామని, పేస్కేల్ ఉద్యోగులుగా గుర్తిస్తామని సీఎం కేసిఆర్ అసెంబ్లీలో ప్రకటించారు. 80 రోజుల పాటు సమ్మె చేస్తూ మూడు దఫాలుగా చర్చలు జజరిపారు. మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో వీఆర్ఏ సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదు.

**మూడు సార్లు హామీ...**
రెవిన్యూ శాఖలో అత్యధిక సంఖ్యలో ఉన్న వీఆర్ఏల ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేస్తామని, పేస్కేల్ వర్తింప చేస్తామని, 2017 ఫిబ్రవరి 24న ప్రగతి భవన్‌లో సీఎం కేసిఆర్ తొలిసారిగా హామీ ఇచ్చారు. పే స్కేల్ హామి నెరవేర్చకుండా రూ.6500 వేతనాన్ని రూ. 10500కు పెంచారు. తర్వాత రెగ్యూలరైజేషన్ మాట మరిచారు. 2020 సెప్టెంబర్‌లో వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారు. ఈ సందర్భంగా కేసిఆర్ అసెంబ్లీలో మాట్లాడుతూ వీఆర్ఏలకు మినిమం పే స్కేల్ వర్తింపజేస్తామని చెప్పి రెండేళ్లు దాటిన హామి నెరవేలేదు.

**ప్రమోషన్లు లేవ్వు....**
గతంలో సీనియార్టీ, క్వాలిఫికేషన్లు ఉన్న వీఆర్ఏలకు వీఆర్వోలోగా ప్రమోషన్లు దక్కేవి. వీఆర్వో వ్యవస్థను రద్దు చేయడంతో వీఆర్ఏల ప్రమోషన్లకు బ్రేక్ పడింది. వీఆర్ఏలలో డ్రిగీ, పీజీ చేసినోళ్లు 5వేల మంది వరకు ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2012, 2014లో రాత పరీక్ష ద్వారా ఉద్యోగులు పొందినోల్లు 3700 మంది ఉన్నారు. వీఆర్వోల రద్దుతో వీరి ప్రమోషన్లకు బ్రేక్ పడింది. సీనియారిటీ, క్వాలిఫికేషన్లు ఉన్నా, వీళ్లకు ఏ పోస్టు ఇవ్వాలనే దానిపై అదికారులు అయోమయంలో ఉన్నారు. వీఆర్వోలు జూనియర్ అసిస్టెంట్ క్యాడర్‌లోకి వస్తారు కాబట్టి, వీఆర్ఏలకు జూనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ వినిపిస్తోంది.

**ఇచ్చిన హామీలను నెరవేర్చాలి: కంది శిరీషారెడ్డి**
**రాష్ట్ర వీఆర్ఏల అధ్యక్షురాలు**
గ్రామాల్లో వీఆర్ఏలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నాం. ఇంత చేస్తున్నా తమకు ఇప్పటి వరకు ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత లేదు. విధి నిర్వాహణలో అనుకోనం సంఘటనలు జరిగి ఏదైనా ప్రమాదాలు జరిగినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రతి ఉద్యోగికి హెల్త్ కార్డులుంటే ఎలాంటి ఇబ్బందులు రావు. అర్హత ప్రకారం పేస్కేల్, పదోన్నతులు కల్పించి తమకు న్యాయం చేయాలి. అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. పనిచేయలేని స్థితిలో ఉన్న వారి వారసులను వీఆర్ఏలుగా తీసుకోవడం, అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వడం. ఈ మూడు అంశాలే మా ప్రధాన ఎజెండా. ఈ అంశాలను మేం ప్రభుత్వం ముందుపెట్టాం. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నారు.




## ప్రధాన రహదారి పనులు షురూ

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**



ఇల్లెందు పట్టన ప్రధాన రహదారి పున:నిర్మాణ పనులు ఆదివారం షురూ అయ్యాయి. రూ.4కోట్ల వ్యయంతో పట్టణంలోని జగదాంబ సెంటర్ నుంచి డీఎస్పీ కార్యాలయం వరకు నిర్మించనున్న పనులకు శనివారం ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ శంకుస్థాపన చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో నూతన పున:నిర్మాన పనులు ఆదివారం ప్రారంభించి రొడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ నిర్మాణ పనులను ఇల్లెందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియహరిసింగ్ నాయక్, ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు పర్యవేక్షించారు. పనులకు సంబందించి త్వరితగతిన పూర్తిచేయడంతో పాటు నాణ్యతాలోపాటు లేకుండా చూడాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## నేడు పుర'పాలక' ఆత్మీయ సమ్మేళనం

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
ఇల్లెందు పురపాలక సంఘ పాలకవర్గం అధికారం చేబూని మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు పట్టణంలోని మార్కెట్ యార్డు నందు ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి పుర ప్రజలందరూ హాజరవ్వాలని విజ్ఞప్తి చేశారు. మూడు సంవత్సరాల కాలంలో ఇల్లెందు పురపాలకం అభివృద్ధిలో, స్వచ్ఛ సర్వేక్షణ్ వంటి కార్యక్రమాల్లో సహాయసహకారాలు అందిస్తూ ఇల్లెందు పురపాలకాన్ని దేశంలోనే ఆదర్శవంతమైన పురపాలకంగా ముందుకు వెళ్తున్న సందర్భంగా పట్టణ ప్రజలతో పాలకవర్గం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

## పాలడుగులో ఉచిత కంటి వైద్యశిబిరం ప్రారంభం

**వైరా, జనవరి22,ప్రభాతవార్త:**
వైరా మండలం పాలడుగు గ్రామంలో మాజీ నీటి సంఘం అధ్యక్షులు వైరా సొసైటీ డైరెక్టర్ వనమా చిన్న సత్యనారాయణ ఆధ్వరనయంలో శరత్ మాక్స్ విజన్ సౌజన్యంతో ఆదివారం విజయవంతంగా ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఉచిత కంటి వైద్యశిబిరాన్ని సొసైటీ డైరెక్టర్ వనమా చిన్నసత్యనారాయణ మాట్లాడుతూ పాలడుగు నరగామ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో శరత్ మాక్స్ విజన్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వనమా చిన్న సత్యనారాయణను పలువురు ప్రముఖులు అభినందించారు. వైద్యశిబిరం కోఆర్డినేటర్ విక్రమ్‌సింగ్, ఆప్తమిస్ట్ నితిన్, క్యాంపు కౌన్సిలర్ హరికృష్ణ, టెక్నీషియన్ అనిల్ కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనమా జానకిరామయ్య, షేక్ మజీద్, షేక్ వహాబ్, బాజోజు రమణ, రిహానా, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేడు మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా చంద్రారెడ్డి ప్రమాణ స్వీకారం

*త్రిపురారం, జనవరి 22 ప్రభాతవార్త*

త్రిపురారం మండలానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ఇటీవల నిడమనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా నియమితులైన విషయం విధితమే. మార్కెటింగ్‌శాఖ అధ్వర్యంలో ఈనెల 23న ఉదయం 11గంటలకు నిడమనూర్‌లో మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా మరల్ల చంద్రారెడ్డితో పాటు పాలకమండలి పదవీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నరేందర్‌తో పాటు అయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విద్యుత్‌శాఖ



మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీలు ఎంసి కోటిరెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతున్నందున రైతులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులతో పాటు అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. అదే విధంగా స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వాణిజ్య భవన సముద్రాయాలు, కార్యాలయాల ప్రారంభోత్సవానికి సోమవారం మంత్రి జగదీష్‌రెడ్డితో పాటు టేసూబ్ వైస్‌చైర్మన్, డిసిసిబి చైర్మన్ గొంగడి మహేందర్‌రెడ్డి, డిసిఎంఎస్ జిల్లా చైర్మన్ వట్టె జానయ్యలు రానున్నట్లు ఫాక్స్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ జయరాంనాయక్ తెలిపారు.

## రైతుల సమస్యలపై రాజీలేని పోరు

*నడిగూడెం జనవరి 22 ప్రభాతవార్త*

మండలంలోని కర్విరాల గ్రామంలో ఆదివారం కామ్రేడ్ గట్టు గోపాలకృష్ణయ్య వర్ధంతిని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన స్మారకస్థూపానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మండలసిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి గోపాలకృష్ణయ్య రాజీలేని పోరాటం చేశారన్నారు. తెలంగాణ సాయుధరైతాంగ పోరాటంలో చురుకైన పాత్ర పోషించారన్నారు. ఆయన ఆశయాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంరెడ్డి, మస్తాన్, కేశగాని భద్రయ్య, అంజయ్య,సర్దార్, సతీష్‌రెడ్డి, షరీఫ్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## బీష్మ ఏకాదశిని విజయవంతం చేయాలి



*మిర్యాలగూడ క్రైం, జనవరి 22 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్‌పి క్యాంపులో వచ్చే నెల 1న బీష్మ ఏకాదశిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్రవిరాట్ పారాయణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మిర్యాలగూడ మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ పేర్కొన్నారు. అదివారం రైస్‌మిల్లర్స్ భవనంలో కార్యక్రమం పోస్టర్లు అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీశ్రీత్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి వారి పర్యవేక్షణలో జరిగే కార్యక్రమంలో కులమత జాతివర్గ బేదాలు లేకుండా అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈయ్యాల ఫణికుమారాచార్యులు, రామానుజాచార్యులు, బండారు కుశలయ్య, రాయపూడి ఉమాశంకర్, లకుమారపు పాండురంగయ్య, ఉదయభాస్కర్, గొంగడి సైదిరెడ్డి, గుండా నాగరాజు, అశోక్, రమేష్, విజయ్‌కుమార్, చిలంచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనయేత్రి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

*మిర్యాలగూడ క్రైం, జనవరి 22 ప్రభాతవార్త*

కుల,మత,వర్గ, వైషమ్యాలకు తావులేకుండా నిస్వార్థంగా పేదలకు, నిరుపేద విద్యార్థులకు, రోగులకు, అభ్యాగులకు అపన్నహస్తం అందిస్తూ మీకు మేమున్నామంటూ భరోసా కల్పిస్తున్న జనయేత్రి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని గిన్నిస్‌బుక్ రికార్డ్ గ్రహీత సంపత్‌కుమార్ అన్నారు. అదివారం స్థానికంగా ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన అత్మీయ సమేళనంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పటిష్టతతో పాటు పేద విద్యార్థులకు అవసరమైన ఉచిత బోధన సామాగ్రి తదితర సౌకర్యాలు కల్పించడంతో పాటు రక్తదానం, ఉచిత వైద్య శిబిరాలు, దుప్పట్ల పంపిణీ, అన్నదానం, అనాధశరణాల అర్తులకు సేవలందించడం, ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్‌అహ్మద్ మాట్లాడుతూ ప్రజల ఉపయోగం కొరకు ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టామని, కార్యక్రమాల కొనసాగింపును ప్రోత్సహించేందుకు ఫౌండేషన్ పటిష్టతకు దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ బాలాజీనాయక్, ఇంటరేషనల్ తైక్వాండో ప్లేయర్ సింధూతపస్వీని, ప్రముఖ వైద్యులు డాక్టర్ జాడి రాజు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకట్రాంనాయక్, ఎఎస్ఐలు నాగూర్, కిశోర్, బిక్షం, జనవిజ్ఞానవేదిక జిల్లా పూర్వ అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నరిస్మహ, సంజీవరెడ్డి, తాజ్‌బాబా, అమీర్‌అలీ, కంచుగంట్ల దయాకర్‌రెడ్డి, వరలక్ష్మి, ఉమ, ఫయీామ్, సిరోజ్, ఫేరోజ్ తదితరులు





## లేబర్ ఇన్సూరెన్స్ ఈశ్రామ్‌కార్డులు ఉచితంగా పంపిణీ

*నేరేడుచర్లరూరల్ జనవరి 22 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని మేడారం గ్రామంలో భారత రాష్ట్రసమితి నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షులు అరబండిసురేష్‌బాబు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు ఇశ్రామ్ కార్డులు ఉచితంగా ఆదివారం పంపిణీ చేశారు. ఈ శ్రామ్‌కార్డులు పార్టీ అనుబంధ కార్మిక సంఘం బిఆర్ఎస్‌కెవికి అనుబంధం అని తెలిపారు. గ్రామప్రజలందరు ఈ శ్రామ్‌కార్డ్ తీసుకొని లేబర్ ఇనూస్రెన్స్ కార్డు పొందాలని, ఇన్సూరెన్స్ పొందిన ఏ కార్మికుడికైనా ప్రమాదం జరిగితే ప్రభుత్వం వారిని, వారి కుటుంబ సభ్యులను బీమా ద్వారా ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సుంకరబోయిన స్వాతిమధు, ఎంపిటిసి మండలరాజేష్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటికోల లక్ష్మినారాయణగౌడ్, ప్రధాన కార్యదర్శి నకిరెకంటి రాజేష్, ఎరమాద గిరి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



*మునగాల జనవరి 22 ప్రభాతవార్త*

మండలపరిధిలోని కలకోవగ్రామంలో గత పది రోజులక్రితం అమరగాని సైదయ్య మృతి చెందటంతో ఆదివారం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సైదయ్య చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మా వతి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైదయ్య మృతి బాధాకరమన్నా రు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారులు డిఎస్‌పి అమరగాని కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు పిచ్చయ్య,చంద్ర య్య, జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో రూ.5వేల ఆర్ధిక సహాయం

*వేములపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:*



మొల్కపట్నం గ్రామానికి చెందిన దేవరకొండ రేణుక భర్త నవీన్ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్ధిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న వేములపల్లి మాజీ ఎంపిపి నామిరెడ్డి రవీనా గ్రామపంచాయతీ సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డిలు ఆదివారం దేవరకొండ రేణుకకు రూ.5వేల నగదు ఆర్ధిక సహాయం అందజేశారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని అవసరమైన మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పందులు జానకిరాములు, కానుగు రాములు, పందులు సైదులు, ఉగ్గిడి సైదులు పాల్గొన్నారు.




## సిపిఐ పార్టీ జెండా దిమ్మె ఆవిష్కరణ



*దమ్మపేట, జనవరి 22 ప్రభాతవార్త:*

గత ఏడాది ధ్వంసమైన సిపిఐ పార్టీ జెండా దిమ్మె తిరిగి పున:నిర్మించగా ఆదివారం ఆవిష్కరించడం జరిగింది. గత ఏడాది సెప్టెంబర్‌లో అధికార పార్టీ తొత్తులు, అరాచక మూకలు సిపిఐ పార్టీ జెండా దిమ్మె ధ్వంసం చేయగా అలా అవమానపరచిన వారిచే తిరిగి పార్టీ దిమ్మెను వాళ్ళచేత నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం పార్టీ దిమ్మెను ఆవిష్కరించిన అనంతరం సిపిఐ మండల కార్యదర్శి దస్తగిరి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు మాట్లాడతూ సిపిఐ పార్టీ జెండా దిమ్మె జోలికి వచ్చిన వారికి తగిన గుణపాఠం చెప్పడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో ఏ పార్టీ వారైనా సరే సిపిఐ పార్టీ జెండా దిమ్మెల జోలికి వచ్చినా, సిపిఐ కార్యకర్తల ఓలికి వచ్చినా తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంకుపాక దర్మ, బెజవాడ రాము, తుపాకుల శాంతి, దొంగ లక్ష్మినారాయణ, రాపోలు శివన్నారాయాణ, ఎస్‌కె జాన్‌బీ, నాగమణి, వెంకటేశ్వరరావు, నాగార్జున, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వడ్లగూడెంలో యాదవ సంఘ గ్రామ కమిటీ ఎన్నిక



*దమ్మపేట, జనవరి 22 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వడ్లగూడెం గ్రామంలో ఆదివారం యాదవ సంఘం గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యాదవ సంఘం గ్రామ అధ్యక్షులుగా నరదల వీరాస్వామి, ఉపాధ్యక్షులుగా నూనె నాగేశ్వరావు, సెక్రటరీగా రాచూరి చెన్నారావు, జాయింట్ సెక్రటరీగా నరదల చక్రవర్తి, కమిటీ సభ్యులుగా జోనుబోయిన పవన్, నరదల మారేష్, సాయిల కృష్ణంరాజు, రాచూరి సురేష్, పెనుబోయిన నాగరాజులను ఎకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు దొడ్డాకుల రాజేశ్వరావు, నూనె శ్రీనివాసరావు, జోనుబోయిన శ్రీనివాసరావు, ముళ్ళపూడి వెంకటేశ్వరావు, సాయిల నర్సింహారావు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాసత్య అవగాహన కార్యక్రమం



*అశ్వారావుపేట రూరల్, జనవరి 22 ప్రభాతవార్త:*

మండల పరిధి లోని కన్నాయిగూడెం గ్రామంలో ఆర్‌బిఐ సౌజన్యంతో ఆర్ధిక అక్షరాస్యతపై అవగాహన నిర్వహించారు. ఆదివారం జరిగిన కౌన్సిలర్ వి అంజిబాబు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తప్పకుండా బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలని తద్వారా ఇన్సూరెన్స్‌లు, ప్రమాద బీమాలు తదితర పథకాలను సద్వినియోగించు కోవాలన్నారు. రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఇతరులకు ఓటిటిలు, పాస్‌వార్డ్‌లు తెలుపరాదని అన్నారు. సామాజిక మాద్యమాల ద్వారా జరుగుతున్న మోసాలను గుర్తించాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ డి చంటి, డ్వాక్రా మహిళలు, పాల్గొన్నారు.

# డ్రాగన్ సాగుపై ఆసక్తి చూపుతున్న యువరైతు

**-ఏపుగా ఎదిగిన చెట్లు**

*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 22*

వ్యవసాయంపై ఆసక్తి ఉండటంతో అధిక దిగుబడులు వచ్చే క్రమంలో లాభసాటి వ్యవసాయంపై మక్కువ చూపుతూ ఏజెన్సీ ప్రాంతంలో పిజి వరకు చదివిన యువకుడు ఆంగోతు మోహన్ తన తండ్రి సహకారంతో డ్రాగన్ తోటను సాగుచేస్తున్నారు. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. సింగరేణి మండలం మాదారంకు చెందిన ఆంగోతు భీమా అనే రైతు తన కుమారుడు ఆంగోతు మోహన్ సహకారంతో తనకున్న రెండెకరాలలో డ్రాగన్ తోట సాగుచేసాడు. ఇటీవల కాలంలో మిర్చి , పత్తి ఇంతర పంటలు సాగుచేసినా పెట్టుబడులు రాక తీవ్ర నష్టాలకు గురి అవుతున్న క్రమంలో తన తండ్రికి సహాయపడే క్రమంలో మోహన ఎంఎస్సీ బిఇడి



వరకు చదివి దీర్ఘకాలంలో అధిక మొత్తంలో లాబాలు వచ్చే దిశలో డ్రాగన్ సాగుపై ఆసక్తి కనబరిచారు. సుమారు ఎకరానికి రూ. 5లక్షలకు పైగా పెట్టుబడితో ఈ వ్యవసాయ సీజన్‌లో డ్రాగన్ తోట సాగుచేసాడు, అంతర పంటగా మిర్చి తోట కూడా వేసాడు. ప్రతి ఏడాది డ్రాగన్ ఫ్రూట్స్ కు మార్కెట్‌లో అధిక ధర పలుకుతుండటంతో ఈ వ్యవసాయ సీజన్‌లో



నవంబర్, డిసెంబర్ మధ్యకాలంలో మొదటి కాపుగా వచ్చిన సుమారు 200 కేజీలకు పైగా డ్రాగన్ ఫ్రూట్స్‌ను విక్రయించాడు. ప్రతి ఏడాది జూన్ నుండి డిసెంబర్‌మాసంలో దిగుబడి వస్తుందని రైతు ఆంగోతు భీమా తెలిపారు. ఈ ప్రాంతంలోని రైతులు డ్రాగన్ సాగుపట్ల ఆసక్తి కనబరుస్తూ రైతు వద్ద సమాచారాన్ని తీసుకుని సాగుచేసే దిశగా రైతులు ఆలోచన చేస్తున్నారు.

ఈ పైరుకు కోతుల బెదడ లేకపోవడంతోపాటు మార్కెట్‌లో డ్రాగన్ ఫ్రూట్స్‌కు అధిక ధర పలకటం, డ్రాగన్ సాగుపై ఆసక్తి పెంచుకుంటున్నారు. ఈ సాగుకు సంబందించి ఉద్యానవన శాఖ ప్రోత్సాహం కల్పిస్తే ఈ ప్రాంతంలో అనేక మంది రైతులు డ్రాగన్ పంటను సాగుచేయనున్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం ప్రారంభం

*వైరా, జనవరి22,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమం చేపట్టారు. 60 రోజులపాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా వైరా బస్టాండ్‌లో 300 మందికి అల్పాహారం అందించారు. మున్సిపాలిటీ ఛైర్మన్ సూతకాని జైపాల్, ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమం గత ఐదు



నెలలుగా కొనసాగుతుందని తెలిపారు. వైరా క్లబ్ నుండి 60 రోజులు పార్టీ కార్యక్రమం ప్రతిరోజు కొనసాగుతుందని, ధాతల సహకారంతో ప్రతిరోజు వివిధ కూడలి నందు మినీ వ్యాన్ ద్వారా అల్పాహారం అందిస్తామని తెలిపారు. మొదటి రోజు అల్పాహార కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు అందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రాయపూడి వెంకటేష్, కోశాధికారి మిట్టపల్లి నాగేశ్వరరావు, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, పెనుగొండ ఉపేందర్‌రావు, చింతలపాటి వెంకటేశ్వరరావు, చెరుకూరి శ్రీనివాసరావు, నాళ్ళ నాగేశ్వరరావు, అబ్బూరి రమేష్, ఏపూరి రాజారావు, వై.బుచ్చిరామారావు, గుమ్మడిదల వెంకటనారాయణ, పులి కృష్ణార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత హెల్త్ క్యాంపు ప్రారంభం

*వైరా, జనవరి22,ప్రభాతవార్త:*

హైదరాబాద్ కేర్ హాస్పిటల్స్ మలక్‌పేట్ వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ చెకప్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైరా మున్సిపాల్ ఛైర్మన్ సూతకాని జైపాల్ ముఖ్య అతిధిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మెడికల్ టెస్ట్ చేసి వారికి



కేర్ హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ వెంకటేష్ చేత చికిత్స చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ సిబ్బంది, మార్కెటింగ్ మేనేజర్ నరేందర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మరికంటి శివ, పట్టణ అధ్యక్షులు దార్న శేఖర్, రైతుబంధు సమన్వయ కమిటీ అధ్యక్షులు మిట్టపల్లి నాగి, రేమల్లె సురేష్, బుర్ర సర్వేశ్వరరావు, అర్జున్, దార్ల శేఖర్, ప్రజలు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీ విజేతలకు బహుమతులు ప్రధానం

*వైరా, జనవరి22,ప్రభాతవార్త:*

వైరాలో స్వర్గీయ బొర్రా వెంకటేశ్వరరావు జ్ఞాపకార్ధం శ్రీనికేతన్ పాఠశాల నందు ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ బహుమతుల పంపిణీ కార్యక్రమంలో మున్సిపాల్ ఛైర్మన్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఛైర్మన్ జైపాల్ మాట్లాడుతూ స్వర్గీయ బొర్రా వెంకటేశ్వరరావు ఎంతోమందికి అండగా ఉండి ఆశ్రయం కల్పించారని, నేటికి బొర్రా వెంకటేశ్వరరావు పేరును ఎవరూ మరిచిపోలేరని, ప్రతిఒక్క పేదవారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు బొర్రా వెంకటేశ్వరరావు అన్నారు. రైతు సమన్వయ మండల కోఆర్డినేటర్ మిట్టపల్లి నాగి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు దార్న రాజశేఖర్, ఫణితి సైదులు, పెద్దప్రోలు నవీన్, మరికంటి శివ, అంజద్‌పాషా, కొమరనేని కిరణ్, రేమళ్ళ సురేష్, రేచర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# గుమ్మా మాణిక్యంకు నివాళులు అర్పించిన మదన్‌లాల్

*వైరా, జనవరి22,ప్రభాతవార్త:*



వైరా మండలం అష్ణగుర్తి గ్రామంలో గుమ్మా వెంకటేశ్వరరావు భార్య గుమ్మా మాణిక్యం మరణించిన విషయం తెలుసుకొని వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అక్కడికి వెళ్లి గుమ్మా మాణిక్యం భౌతికఖాయం వదనద పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గుమ్మా వెంకటేశ్వరరావును మదన్‌లాల్ పరామర్శించి ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో గుమ్మా రోశయ్య, కందుల ఓంకార్, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, నల్లబోలు వెంకటరెడ్డి, నల్లమోతు లక్ష్మీనారాయణ, గుమ్మా చిన్న క్రిష్ణ, రాజీవ్, నరేష్, చారి తదితరులు పాల్గొన్నారు.




# శ్రీనివాసరావుకు పలువురి నివాళి

*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 22*



సింగరేణి మండలం పాత కమలాపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వడ్డె శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందటంతో ఆదివారం దశదినకర్మకు బిఆర్ఎస్ నేతలు హాజరై చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల , వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మండల రైతుబంధు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్, ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, పాత కమలాపురం సర్పంచ్ గుగులోతు పద్మా మంగా ్యనాయక్, అడ్డగోడ అయిలయ్య, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, చాగంటి కోటయ్య, మండెపూడి వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, నాగేశ్వరరావు, సర్పంచ్ బానోతుకుమార్, భూక్యా రాంకిషోర్ నాయక్, గుగులోతు భారతి పాల్గొన్నారు.

# రాములునాయక్ మరోసారి ఎమ్మెల్యే కావాలని పూజలు

*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 22*



వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఎంఎల్ఏ కావాలని కోరుతూ ఆదివారం మండల బిఆర్ఎస్ నాయకులు అజ్మీర వీరన్న ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని చంద్రాపూర్‌లో గల కాళీ మాత ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో ఇండిపెండెంట్‌గా గెలిచి చరిత్ర సృష్టించారని, రెండో సారి బిఆర్ ఎస్ పార్టీ తరపున పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుస్తారని అన్నారు. బానోతు బాబు, చందావత్ రమేష్, గాంధీ, నవీన్, ఉమా కిరణ్, కళ్యాణ్, ఆనంద్, రాజవర్ధన్ ఉన్నారు.

# కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జిని కలిసిన మహిళా ఉపాధ్యక్షురాలు

*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 22*



కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జి మాణిక్యరావ్ ఠాక్రే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు డాక్టర్ సునీతారావులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, సింగరేణి మండలానికి చెందిన పగడాల మంజుల కలిసారు. తెలంగాణలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వారికి విన్నవించినట్లు పగడాల మంజుల తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో పార్టీ శ్రేణులు చురుకైన పాత్ర పోషించాలని ఠాక్రే కోరినట్లు చెప్పారు. అదేవిధంగా ఫిబ్రవరి 6 నుండి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడి చేయనున్న పాదయాత్రకు ప్రజలను సమీకరించాలని నేతలను కోరినట్లు ఆమె చెప్పారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల సంపూర్ణమైన మద్దతు ఉందని తెలిపారు.

## ఉర్దూ మదర్సాను ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర

### నూతన షాదీఖానాకు రూ. 80 లక్షలు మంజూరు



కల్లూరు, జనవరి 22, ప్రభాతవార్త

కల్లూరు పట్టణంలో ముస్లిం కమిటి ఆధ్వర్యంలో నిర్మాణ దాత మహమద్ అన్సార్ ఆలీ ఏర్పాటు చేసిన ఉర్దూ మదర్సాను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్



చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో తెలుగు, ఇంగ్లీష్, హిందీతో పాటు, ఉర్దూను కూడా బోధించడానికి అవకాశం కల్పిస్తుందని, అన్ని మతాలకు, కులాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ, గౌరవిస్తూ గొప్ప లౌకిక వాదంతో అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాతో పాటు, నూతన వధువుకు తెలంగాణ ప్రభుత్వం తరపున షాది ముబారక్ చెక్కులను అందజేయడం జరుగుతుందని అన్నారు. కల్లూరు షాదీఖానా శిథిలావస్థలో ఉందని నా దృష్టికి తీసుకురాగా సంబంధిత శాఖ మంత్రి మరియు సీఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్ళి నూతన షాదీఖానా నిర్మాణానికి రూ. 80 లక్షలు మంజూరు చేయించినట్లు చెప్పారు. అలాగే ముస్లిం మైనార్టీ పెద్దలు తమ దృష్టికి తీసుకొచ్చిన పలు సమస్యలు పరిష్కారానికి కృషి చేసినట్లు చెప్పారు. నియోజకవర్గంలో సత్తుపల్లి, కల్లూరు లలో ఉర్దూ పాఠశాలలు ఉన్నాయని, కల్లూరులో ఉర్దూ మదర్సాను మహమ్మద్ అన్సార్ నియోజకవర్గంలో సతుపల్లి, కల్లూరులలో ఉర్దూను మహమ్మద్ అన్సార్ ఆలీ నిర్మాణ దాత గా ఎంతో వ్యయప్రయాసలకు కోర్చి లక్షల రూపాయల వ్యయంతో ఉర్దూ మదర్సాను నిర్మించడం గొప్ప విషయమని, ఇక్కడ ఉర్దూతో పాటు అరబిక్ కూడా బోధించడానికి ఉపాధ్యాయులను నియమించి వారి సొంత ఖర్చులతో నడిపించడం గొప్ప సేవ భావానికి నిదర్శనం అని కొనియడారు. కల్లూరు పట్టణ ప్రజల తరపున అన్సార్ ఆలీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, డాక్టర్ పనుమర్తి చంద్రరావు, జడ్పి మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇస్మాయిల్, ఎస్.కె కబ్లి, టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, ఎంపీటీసీలు మాదిరాజు లక్ష్మణరావు, కొండూరు కిరణ్, రాచమళ్ళ నాగేశ్వరరావు, ముస్లిం మైనారిటి కమిటి పెద్దలు సయ్యద్ ఆలీ, మాజీ కో ఆప్షన్ సభ్యులు యాకుబ్ అలి, సయ్యద్ రౌఫ్, మాజీ సదర్ హనీఫ్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డపనేని అనప్రాశనలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర



కల్లూరు, జనవరి 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన దొడ్డపనేని రామారావు మనుమరాలు, వెంకటేశ్వరరావు – మౌనిక దంపతుల కుమార్తె దుర్గశ్రీ అన్నప్రాశన వేడుకకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై చిన్నారిని ఆశీర్వదించి, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, ఎఎంసి వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, న్యాయవాది కాటమనేని రమేష్, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లభనేని శ్రీనివాసరావు, న్యాయవాది పప్పుల రత్నాకర్, నాయకులు తదితరులున్నారు.

## కామిశెట్టి రంగారావుకు ఘన నివాళులు



సత్తుపల్లి, జనవరి 22, ప్రభాతవార్త

మీ సేవా అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కామిశెట్టి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఆదివారం పలువురు పరామర్శించారు. ఇటీవల ఆయన తండ్రి కామిశెట్టి రంగారావు మృతిచెందగా ఆయన చిత్రపటానికి జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జాజం శ్రీనివాసరావు, వేణుగోపాల్‌రెడ్డి, ఎండి. బహదూర్, ఎస్‌కె. రంజాన్‌అలి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కామిశెట్టి రంగారావు పశు సంవర్ధక శాఖలో వివిధ హోదాల్లో పనిచేసి, పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా రైతులు అతన్ని డాక్టర్‌గానే అభివర్ణించేవారు.

## ఎన్జీఓ శ్రీనివాస్‌కి జనయేత్రి ఫౌండేషన్ వారి అరుదైన గౌరవం



తల్లాడ, జనవరి 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఎన్‌జీవో, మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటి నిర్వాహకులు ఇస్నేపల్లి శ్రీనివాస్ చేస్తున్న సేవలను గుర్తించిన జనయేత్రి ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ ఎండి. మునీర్, టీమ్ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడలోని ఎస్‌వి. ఫంక్షన్‌హాల్ కళ్యాణ మండపమునందు ఘనంగా సత్కరించి, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మునీర్, సంపత్‌కుమార్, సింధూ తపస్వి, సయ్యద్ మొయినుద్దీన్, వాసు వన్స్‌మోర్, పల్లే కిశోర్‌కుమార్, ఆర్‌కె, సంగెపు రామకృష్ణ, అభినవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర



తల్లాడ, జనవరి 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన గాజుల తిరుపతిరావు ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో ఈతకు వెళ్ళి మృతిచెందాడు. ఆదివారం జరిగిన ఆయన దశదిన కర్మకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై తిరుపతిరావు చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే నూతనకల్ గ్రామానికి చెందిన ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పమ్మి మురళి కుటుంబ సభ్యులను సండ్ర పరామర్శించారు. మురళీ చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, అండగా ఉంటానని తెలిపారు.

## ఓణీల వేడుకలో ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, జనవరి 22, ప్రభాతవార్త

పట్టణంలోని వెంగళరావు నగర్‌కు చెందిన తాటికొండ శివ సత్యనారాయణ రమాదేవి దంపతుల కుమార్తెలు సాయి లక్ష్మీ, పౌర్ణమిలకు ఆదివారం ఓణీల వేడుక జరిగింది. ఈ కార్యక్రమాని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వార్డు కౌన్సిలర్ నాగులమీర, చమన్, వెంకటేశ్వరరావు, షేక్. సిలార్, చింటు, షహీదన, చిన్నారి, తాటి కొండ వెంకట చారి, తదితరులున్నారు.

# సత్తుపల్లి వార్త



## ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలుచేయాలి



పెనుబల్లి, జనవరి 22, ప్రభాతవార్త

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలుచేయాలని మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తల్లమల్ల హసేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వియం. బంజర్ సప్తపది ఫంక్షన్‌హాల్‌లో మాలమహానాడు జాతీయ కార్యదర్శి మేకతొట్టి కాంతయ్య అధ్యక్షతన జరిగిన మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర సదస్సులో హసేన్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మన దేశంలో ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ అతి వేగంగా విస్తరించడం వలన ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన ప్రభుత్వ రంగ సంస్థలు, శాఖలు నిర్వీర్యం చెంది ప్రైవేట్ రంగం విస్తరించడం వలన, లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోవడం జరిగిందన్నారు. కేవలం 8 శాతం మాత్రమే ప్రభుత్వ పరంగా ఉండటం వలన ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థి యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముండ్లగిరి కాంతయ్య, జగడం సత్యనారాయణ, పంతగాని రమేష్, మంచాల వెంకటస్వామి, మెరుగు అనసూర్య, డాక్టర్ రత్నాకర్, జగడం సత్యనారాయణ, పంతగాని రమేష్, బి. వెంకటరత్నం, యం. విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కుల బహిష్కరణ చేసిన పెద్దలపై కేసు నమోదు

పెనుబల్లి, జనవరి 22, ప్రభాతవార్త

దళిత యువకుడని పెళ్ళి చేసుకుందని ఆ యువతి కుటుంబ సభ్యులను కుల బహిష్కరణ చేసిన పెద్దలపై వీయం. బంజర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని మండాలపాడు గ్రామానికి చెందిన పెండ్ర రాంబాబు కుమార్తె అదే గ్రామానికి చెందిన ఓ దళిత యువకుడిని వివాహం చేసుకుంది. దీంతో కుల పెద్దలు ఈ నెల 12వ తేదీన సత్తుపల్లి మండలం, గంగారంలో సమావేశమై రాంబాబు కుటుంబాన్ని తమ కులం నుంచి బహిష్కరించినట్లు తీర్మానించారు. సంబంధిత ప్రతిని బాధిత కుటుంబానికి అందజేశారు. దీంతో రాంబాబు, తండ్రి గోపాలరావు వీయం. బంజర్ పోలీస్‌స్టేషన్‌లో 13 మంది కులపెద్దలపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై సూరజ్ తెలిపారు.

## లంకకపల్లిలో పలు చోట్ల చోరీలు

పెనుబల్లి, జనవరి 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో శనివారం అర్ధరాత్రి పలు గృహాల్లో దొంగలు చోరీలకు పాల్పడ్డారు. గ్రామంలోని నాలుగు చోట్ల దొంగలు హల్‌చల్ చేశారు.

ఇంట్లో ఎవరూలేని నివాస గృహాలతో పాటు, మరో రెండు చోట్ల మొత్తం నాలుగు గృహాల్లో దొంగతనాలకు పాల్పడి విలువైన వస్తువులు, నగలు, నగదు అపహరించుకుపోయారని బాధితులు ఆదివారం ఉదయం స్థానిక పోలీస్‌లకు సమాచారం అందించారు. దీంతో పోలీస్‌లు నిందితుల కోసం గాలిస్తున్నారు. దొంగతనాలు జరిగిన తీరును పరిశీలించారు.



## తాతా నిఖిల్‌కు మంత్రి పువ్వాడ నివాళులు

తిరుమలాయపాలెం, (ప్రభాతవార్త :

బెంగుళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడు తాతా నిఖిల్ మృతి చెందగా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్ళి వారి కుటుంబాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం



నిఖిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్ధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధును జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. జరిగిన సంఘటనను వివరించారు. ఎంతో భవిష్యత్తు



ఉన్న నిఖిల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం బాధాకరమని, ఎదిగిన కొడుకును కోల్పోయిన విశ్వేశ్వరరావు, నాగమణి దంపతులను ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కార్పొరేటర్ నాగండ్ల కోటి, పైడిపల్లి సత్యనారాయణ, ముత్యాల వెంకటఅప్పారావు, తాతా వెంకటకృష్ణయ్య, తాతా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




## రామకృష్ణ ఆశయాల సాధన కోసం కృషి చేయాలి



నేలకొండపల్లి, జనవరి 22 (ప్రభాతవార్త):

ఎమ్మార్పీఎస్ నాయకుడు అమరజీవి పగిడికత్తుల రామకృష్ణ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు, ఎమ్మెస్పీ పాలేరు నియోజకవర్గం ఇంఛార్జ్ వంగూరి ఆనందరావుమాదిగ పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి నందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆసంఘం నాయకుడు పగిడికత్తుల రామకృష్ణ ప్రథమ వర్ధంతిసభ జరిగింది. ఈ సందర్భంగా పగిడికత్తుల రామకృష్ణ చిత్రపటంకు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, టిఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి కాసాని నాగేశ్వరరావు, బుద్దిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు పెద్దపాక వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు, ఎమ్మెస్పీ జిల్లా నాయకులు పగిడికత్తుల వీరయ్య, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కొండా కనకప్రసాదు, పగిడికత్తు_ల వెంకటేష్, పగిడికత్తుల రాంబాబు, బొల్లికొండ వెంకటనారాయణ, బంగారు, మాదాసు ఆదాం, బొజ్జ వెంకన్న, రమేష్, శ్రీకాంత్, సుదర్శన్, సైదులు, సాలయ్య, కిరణ్, శ్రీను, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండలో పర్యటించిన జడ్పీ చైర్మన్

ముదిగొండ,జనవరి 22, (ప్రభాతవార్త :

ముదిగొండ మండలంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆదివారం పర్యటించారు. ముదిగొండ మండలం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి ఇంట్లో జరుగుతున్న శ/భకార్యానికి హాజరై అదే గ్రామంలో ఇటీవల గాయపడిన దేశబోయిన హోసినిని పరామర్శించారు. అనంతరం బాణాపురం గ్రామంలో ఇటీవల మరణించిన వత్సవయి గోపాలరావు ఇంటికి చేరుకొని వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. వారికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 45,500లు చెక్కును వారి కుటుంబ



సభ్యులకు అందజేశారు. అనంతరం చిరుమర్రిగ్రామం చేరుకొని వైఎస్ఆర్ డీపీ మండల అధ్యక్షులు సామినేని హరిప్రసాద్ మాతృమూర్తి ఇటీవల మరణించడంతో దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానిఇక పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జడ్పీటీసీ పసుపులేటి



దుర్గ, పొట్ల ప్రసాద్, ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి, మందారపు వెంకన్న, పచ్చ సీతారామయ్య, తోట ధర్మ, గద్దం వెంకటేశ్వర్లు, బండ్ల వాసు, మట్ట దుర్గారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొంగులేటి బాటలోనే మేకల మల్లిబాబు యాదవ్ పయనం

*నేడు అనుచరగణంతో ఇల్లందులో ఆత్మీయ సమ్మేళానికి హాజరు*

కామేపల్లి, జనవరి 22 (ప్రభాతవార్త :



కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యులు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బాటలోనే పయనించనున్నట్లు తెలుస్తోంది. అందులో భగంగానే ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో సోమవారం జరగనున్న పొంగులేటి ఆత్మీయ సమ్మేళనానికి తమ అనుచరగణంతో వెళ్ళనున్నట్లు సమాచారం. పొంగులేటి నిర్ణయమే శిరోధార్యమని మల్లిబాబుయాదవ్ స్పష్టం చేస్తున్నట్లు వినికిడి.

## ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకోవాలి



కామేపల్లి, జనవరి 22 (ప్రభాతవార్త):

తెలంగాణ ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు జాలే శ్రీను యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం కామేపల్లి మండల పరిధిలోని గ్రామాల్లో పర్యటించి పత్తి రైతుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పత్తి పంటకు సరైన ధర లేక ఇండ్లలో నిల్వపెట్టుకున్నామని రైతులు వాపోతున్నట్లు తెలిపారు. ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంట మార్కెట్‌లో అమ్ముకోలేక ఇంట్లోనే నిల్వ ఉంచుకున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేసిన్నట్లు తెలిపారు. పత్తి పంటకు సరైన ధర కల్పించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## స్వప్నను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



కామేపల్లి, జనవరి 22 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఆదివారం జరిగిన ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండ్ల సుధాకర్ మేనకోడలు స్వప్న వోణిల వేడుకలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుండిగాల శబరినాథ్, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు అనురాధ, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, సీనియర్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, దారావత్ శంకర్‌లు పాల్గొన్నారు. స్వప్నను ఈ సందర్భంగా ఆశీర్వదించారు.

## మండల లంబాడీల ఐక్యవేదిక ఇన్‌చార్జీగా రాందాస్‌నాయక్

కామేపల్లి, జనవరి 22 (ప్రభాతవార్త :

కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామానికి చెందిన దారావత్ రాందాస్‌నాయక్ లంబాడీల ఐక్యవేదిక (లైవ్) మండల ఇన్‌చార్జీగా ఆదివారం నియమితులైయ్యారు. ఈ మేరకు రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ జాదవ్ రమేష్ నాయక్ గుగులోత్ నియామక పత్రాన్ని అందజేశారు. సంఘ అభివృద్ధికి, లంబాడీల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రాందాస్ నాయక్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం అందరి సహకారం, కృషి వల్లనే లక్ష్యం సిద్దిస్తున్నారు. మండల ఇన్‌చార్జీగా నియమించినందుకు రాందాస్ నాయక్ రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్‌నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రయివేట్ టీచర్స్ ఫోరమ్ ఉపాధ్యక్షుడుగా కోటేశ్వరరావు ఎన్నిక



నేలకొండపల్లి, జనవరి 22 (ప్రభాతవార్త):

తెలంగాణ ప్రయివేట్ టీచర్స్ ఫోరమ్ పాలేరు డివిజన్ ఉపాధ్యక్షుడుగా బి.కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆదివారం నేలకొండపల్లి లోని గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్ నందు ప్రయివేట్ టీచర్స్ ఫోరమ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డివిజన్ ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమం లో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొరకొప్పు రామారావు, పాలేరు డివిజన్ అధ్యక్షుడు బి.సాగర్, సంఘం నాయకులు బాలాజీ సింగ్, బి.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలి


కామేపల్లి, జనవరి 22 (ప్రభాతవార్త :



కార్మిక చట్టాలను ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలని జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, కె.నరేందర్ డిమాండ్ చేశారు. కామేపల్లి సీఐటీయు మండల కమిటీ సమావేశం ముక్తి భాస్కర్ అధ్యక్షతన ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించారు. కార్మికుల హక్కుల కోసం పోరాడాలని కోరారు. కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాలని కోరుతూ రాబోవు రోజుల్లో చేపట్టనున్న ఉద్యమంలో అన్ని రంగాల కార్మికులు కలిసి రావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఉప్పతల వెంకన్న, ఏర్పుల శాంతయ్య, భూక్యా రమణ, ఉపేందర్ ,ఉప్పరి సూర్యనారాయణ, రాములు, రవి, మండల కార్యదర్శి బాదావత్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎఈఈ పరీక్షలు

## పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ గౌతమ్



**ఖమ్మం, జనవరి 22, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆదివారం నిర్వహించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్, రెజోనెన్స్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో కల్పించిన మౌళిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో పరీక్ష నిర్వహణకు 19కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పరీక్షలకు 6,664మంది అభ్యర్ధులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. పరీక్ష ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్స్ లో జరిగినట్లు, ఉదయం సెషన్స్ కి 5,194 మంది (77.94)శాతం హాజరుకాగా, మధ్యాహ్నం సెషన్ కి 5,166మంది (77.52)శాతం మంది హాజరైయ్యారని ఆయన తెలిపారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, చీఫ్ సూపరింటెండెంట్లు రమేష్, ప్రసన్నరావు, లైజనింగ్ అధికారులు శ్రీనివాసరావు, రవిబాబు, సహాయ లైజనింగ్ అధికారులు కరుణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రామయ్య నిత్యకళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# డా.సుదర్శన్‌కు దక్కిన అరుదైన గౌరవం

**-మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనసన్మానం**

**భద్రాచలం, ప్రభాతవార్త ::**



భద్రాచలం పట్టణంలో ప్రముఖ వైద్యుడు, సంఘ సేవకులు డాక్టర్ జి.వి.వి.సుదర్శన్‌రావుకు భద్రాచలం మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పద్మశాలి సత్రం నందు ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గత డిశంబర్ 15వ తారీఖున రాష్ట్ర రాజభవన్ నందు గవర్నర్ చేతుల మీదుగా ఇండియన్‌రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు చేసిన విశేష కృషిని గుర్తిస్తూ స్వర్ణపతకం అందుకున్నారు. ఈ సందర్భంగా డా.సుదర్శన్ కమ్యూనిటీకి సంబంధించిన భద్రాద్రికొత్తగూడెం జిల్లా మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు అనుముల గంగాధర్ మాట్లాడుతూ .. పద్మశాలి కులంలో పుట్టిన ఆణిముత్యం డా.సుదర్శన్ అని, ఆపదలో వచ్చిన ప్రతి పేద వాడికి నేనున్నానంటూ ఉచిత వైద్యం అందించడమే కాక అనేక సామాజిక సేవలను నిర్వహిస్తూ అత్యున్నత స్థాయికి చేరుకున్నారు. ఇటువంటి ఉన్నత విలువలు కలిగిన సుదర్శన్ దంపతులను సన్మానించుకోవడం మార్కండేయ పద్మశాలి సంఘం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమం సందర్భంగా పట్టణంలోని వివిధ సంఘాల నాయకులు, సామాజిక వేత్తలు పాల్గొని సుదర్శన్ యొక్క విశిష్టతను గూరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు ఏలూరి సూరిబాబు, గోసంగి శ్రీనివాస్, జొన్నదుల రాజేశ్వరరావు, చందనాల రవీందర్,మాజేటి అశోక్, దుర్గా స్వీట్స్ సుధాకర్‌తో పాటు పాటు ప్రముఖ సామాజిక వేత్త, ఐటీసీ పీఎస్‌పీడీ ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, ధనికొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు అత్యధిక ప్రాధాన్యం

**-ప్రతి సంవత్సరం క్రీడా పోటీలు**

**-యువతకు క్రీడల్లో ప్రోత్సాహం**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి22:**
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని యువతను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం రాత్రి మణుగూరు జడ్పీ కో-ఎడ్యుకేషన్ స్కూల్ ఆవరణలో రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కేసీఆర్ కప్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పినపాక నియోజకవర్గంలో ట్రస్టు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. ప్రతి మండలం నుంచి యువత ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యువత క్రీడల్లో రాణించేందుకు తాను ఎప్పుడు సహకరిస్తూనే ఉంటానన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి అన్ని రకాలుగా ప్రోత్సాహం అందజేస్తామన్నారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తొలుత విద్యార్థులు, యువత, మహిళలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రేగా విష్ణు ట్రస్టు నిర్వహకులు, ప్రభుత్వ విప్ రేగా సతీమణి సుధారాణి, అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 2000 బ్యాచ్ కానిస్టేబుళ్ళు ఉదారత

**-తమ బ్యాచ్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ.2,05,000ల ఆర్థిక సహాయం**

**-అభినందించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి**

**పాల్వంచ ప్రభాతవార్త:**
2000 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్ళు తమ మానవత్వాన్ని చాటుకుని ఔరా అనిపించారు. వివరాలలోకి వెళితే .. పాల్వంచ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ గత సంవత్సరం అనారోగ్య కారణాలతో మరణించిన కానిస్టేబుల్ రవి కుటుంబానికి తన బ్యాచ్‌కు చెందిన మిత్రులంతా కలిసి రూ.2,05,000లను జమచేసి ఆదివారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి ఐపిఎస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. తమ తోటి కానిస్టేబుల్ కుటుంబానికి అండగా నిలిచిన 2000 బ్యాచ్ కానిస్టేబుళ్ళను ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ కుటుంబంలో పనిచేస్తూ మరణించిన తమ బ్యాచ్ వారికి ఈ విధంగా ఆర్ధికసాయం అందజేయడం ఆదర్శనీయమని అన్నారు. పోలీస్ శాఖ తరపున ఆ కుటుంబానికి అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను కూడా వీలయినంత త్వరితగతిన అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. నిత్యం విధులలో నిమజ్ఞమై ఉండే పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 2000 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్ళు అజయ్, చందూలాల్, ముత్తయ్య, గడేపల్లి రవి, మంగిలాల్, రవి తదితరులు పాల్గొన్నారు.

